18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 07 డిసెంబర్ 2024 | పేజీలు 19

కూటమి ప్రభుత్వం వచ్చాకే
# రోడ్లకు మోక్షం వచ్చింది



**రోడ్డు పనులు సకాలంలో, నాణ్యతగా చేయాలి**

**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం**

**రోడ్డు పనులు పరిశీలన, అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న సునీత**

**చెన్నే కొత్తపల్లి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో శుక్రవారం నాడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో రోడ్లకు మోక్షం వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని బి.సి.కురుబ కాలనీలో 10లక్షలు, పరిటాల రవీంద్ర బీ.సీ.కాలనీలో 46లక్షలతో మొత్తం 56లక్షల ఎన్ఆర్ ఈజీఎస్ నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల పనులను ఆమె పరిశీలించారు. స్థానిక మండల అధికారులు, నాయకులు, గ్రామస్థులతో కలసి పనులు పరిశీలించి.. ఎప్పటిలోగా పూర్తవుతాయని ఆరా తీశారు. రోడ్డు నిర్మాణ నాణ్యత కూడా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాల్లో రహదారులతో పాటు రాష్ట్రంలోని ప్రధాన రహదారులన్నీ అధ్వాన్న స్థితికి చేరుకున్నాయన్నారు.

మిగతా 3లో

ప్రజలకు మెరుగైన
# సేవలు అందిద్దాం..

## పోలీసుశాఖ ప్రతిష్ట పెంచేలా సమిష్టిగా విధులు నిర్వర్తిద్దాం..



జిల్లా ఎస్పీ
పి.జగదీష్ పిలుపు

**జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఘనంగా 62 వ హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం**

**హెూంగార్డుల సాయుధ ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించి హెూంగార్డులకు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ**




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం 62 వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా సాయుధ హెూంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు. 1940 దశకంలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హెూంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా ఉంటోంది. హెూంగార్డులు పోలీసుశాఖలో అంతర్భాగం. పోలీసులతో సమానంగా సేవలు అందిస్తుండటం అభినందనీయం. సాధారణ డ్యూటీల మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారు. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా డ్రైవర్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, కంప్యూటర్ ఆపరేటింగ్... ఇలా చాలా రకాల విధుల్లో హెూంగార్డుల పాత్ర కీలకం. పోలీసుశాఖ మంచి పని తీరుకు మీ తోడ్పాటు ఉండటం అభినందనీయం. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి. జిల్లాలో పోలీసులతో పాటు హెూంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టాం. మునుపెన్నడూ లేని విధంగా పోలీసులతో పాటు హెూంగార్డుల పిల్లల చదువుల ప్రోత్సాహంలో భాగంగా మెరిట్ స్కాలర్ షిప్పులు అందజేశాము. పోలీసు యూనిఫాం ధరిస్తున్నందుకు మనమంతా గర్వపడాలి. పోలీసుశాఖ ప్రతిష్ట పెరిగేలా సమిష్టిగా క్రమశిక్షణతో పనిచేయాలి.

### హెూంగార్డుల గ్రీవేన్స్ స్వీకరణ

హెూంగార్డుల వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకుని ప్రత్యేకించి హెూంగార్డులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా దర్బార్ నిర్వహించి ఫిర్యాదులు స్వీకరించారు. జిల్లా పోలీసుశాఖ వడ్డీ లేకుండా హెూంగార్డులకు ఇచ్చే రుణాలను

మిగతా 02



డా.బి.ఆర్. అంబేద్కర్ దేశానికే
# మార్గదర్శకం, దిక్సూచి

**జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ**

**అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పెద్ద ఎత్తున నివాళులర్పించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు, దళిత సంఘాల నాయకులు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం ఎదురుగా కూడలి వద్ద గల బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి నేటి శుక్రవారం ఉదయం జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులతో కలిసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్ శర్మ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ

మిగతా 02

గాయని, గాయకులకు
# జేసీ పిలుపు

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని గాయని గాయకులకు మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి సోమవారం పిలుపునిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా పట్టణంలోని గాయని, గాయకుల సృజనాత్మక శక్తిని



వెలికి తీయుటకు 10 సం" పైబడిన గాయని, గాయకులచే డిసెంబర్ 31న రాత్రి సంగీత విభావరి ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆసక్తిగల గాయని, గాయకులు డిసెంబర్ 10 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. సంప్రదించవలసిన నంబర్లు మురుగన్ బాలు-9848126055, గోకుల్ మాధవ-99882 47771,రామకృష్ణ-9848742928, పాండు రంగయ్య-9948212090 నంబర్లను సంప్రదించాలన్నారు.




- సేవలన్నీ ఉచితం
- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్
- రెవెన్యూ సదస్సులను ప్రారంభించిన మంత్రి సవితమ్మ

45 రోజుల్లో
# భూ సమస్యలకు పరిష్కారం

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ**

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** రెవెన్యూ సదస్సుల ద్వారా 45రోజులలో భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత శాఖా సవితమ్మ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నాగినాయిన చెరువు గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల భవనం ఆవరణలో గ్రామంలో రెవెన్యూ సదస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన అర్జీ నమోదు కౌంటర్ రెవెన్యూ రికార్డుల కౌంటర్ రెవెన్యూ శాశ్వత రికార్డుల కౌంటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇది మంచి ప్రభుత్వం నేటి నుంచి రాష్ట్రంలో రెవెన్యూ సదస్సులు దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు, వివాదాల పరిష్కారమే అజెండాగా, రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సిద్ధమైందని

మిగతా 2లో



# ఆర్ఎంపీల వైద్యం అరికడతాం

**- డీఎంఅండ్ హెచ్ఓ ఈబీ దేవి**

**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలో ఆర్ఎంపీల వైద్యం అరికడతామని డీ ఎం అండ్ హెచ్ ఓ ఈబీ దేవి పేర్కొన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఓ ఆర్ఎంపీ వైద్యుడు శివ అనే యువకునికి చేసిన వైద్యం వికటించి కాలు సెప్టిక్ కావడంతో ఫిర్యాదు చేయగా శుక్రవారం ఆమె విచారించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆసుపత్రిలో లైసెన్స్ గల వైద్యుడు కాకుండా ఓ ఆర్ఎంపీ వైద్యుడు వైద్యం చేయడంతోనే శివ అనే యువకుని కాలు పుండు అయ్యిందన్నారు. దీంతో ఆ పుండు నయం చేసుకునేందుకు రూ.లక్షలు వెచ్చించాల్సి వచ్చిందని బాధితుడు ఫిర్యాదు చేశారన్నారు. అం దులో భాగంగా ఆ ఆసుపత్రి వైద్య సేవలపై ఆరా తీస్తూ విచారణ చేపట్టామ న్నారు. ప్రస్తుతం ముగ్గురు వైద్య నిపుణులతో జిల్లా కలెక్టర్ వినోద్కుమార్ ఓ కమిటీ వేశారన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ఆసుపత్రిలో వైద్య

మిగతా 3లో

## డా.బి.ఆర్. అంబేద్కర్ దేశానికే మార్గదర్శకం, దిక్సూచి

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, దిక్సూచి అని కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత దేశానికి ఉపయోగపడేలా సన్మార్గంలో నడవాలనికుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలిచారని జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అన్నారు. అనంతరం సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు టిఫిన్, మంచినీరు సౌకర్యాన్ని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి సూర్య ప్రతాపరెడ్డి, సూపరింటెండెంట్ వెంకటలక్ష్మి, ఏ ఎస్ డబ్ల్యూ ఓ దామోదర్ రెడ్డి, దళిత సంఘాల నాయకులు కే పి నారాయణస్వామి, బీసీ ఆర్ దాస్,యల్లన్న, పెద్దన్న, మల్లి, అక్కులప్ప, సాకే చిరంజీవి, సాకే హరి, తో పాటు పెద్ద ఎత్తున దళిత సంఘాల నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీఐ కౌలుట్లయ్య,ఎస్సై శరత్ చంద్ర ఆధ్వర్యంలో వాహన తనీఖీలు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని నాయనపల్లి క్రాస్ సమీపంలో అనంతపురం తాడిపత్రి హైవే రహదారిపై శుక్రవారం సీఐ కౌలుట్లయ్య ఆధ్వర్యంలో వాహన తనీఖీలు నిర్వహించినట్లు శింగనమల ఎస్సై శరత్ చంద్ర తెలియజేశారు.ఈ సందర్భంగా సీఐ కౌలుట్లయ్య, ఎస్సై శరత్ చంద్ర మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు లైసెన్సు తప్పనిసరిగా వుంచుకోవాలని సూచించారు. డ్రైవర్లు అందరు యూనిఫామ్ తప్పనిసరిగా వేసుకోవాలని తెలిపారు.అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాలతో వాహనాలను క్షుణ్ణంగా చెక్ చేస్తున్నట్లు తెలియజేశారు.ఓవర్ లోడింగ్ ఉన్న వాహనాలను గుర్తించి జరిమానాలు విధిస్తున్నామనీ తెలిపారు. ప్రయాణం కాదు ముఖ్యం,సురక్షితంగా గమ్యం చేరుకోవడం, ప్రాణాలు ముఖ్యమని తెలియజేశారు.రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వాహన దారులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు.

## రైతు సమస్యల పరిష్కారమే ధ్యేయం : తహసీల్దార్



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని రైతు సమస్యల పరిష్కారం కోసమే రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీధరమూర్తి పేర్కొన్నారు. మండలంలోని జీ కొట్టాల, దేవరపల్లి గ్రామాల్లో శుక్రవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు హాజరయ్యారు. రీసర్వేపై పలురకాల వినతులను రెవెన్యూ అధికారులు స్వీకరించారు. ఈ వినతులకు త్వరలోనే పరిష్కార మార్గం చూపుతామని అధికారులు అర్జీ దారులకు భరోసా కల్పించారు. ఈ సదస్సులకు టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, రీ సర్వే డీటీ విజయ్, హౌసింగ్ ఏఈ మారుతి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లిలో చోరీ - రూ.25 లక్షల విలువ గల 38 తులాలు బంగారు అపహరణ

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని పెన్నానది ఒడ్డున గల ఓ ఫంక్షన్ హాలులో శుక్రవారం జరుగుతున్న పెళ్లిలో చోరీ జరిగింది. సీఐ యుగంధర్ వివరాల మేరకు... మండలంలోని రామరా జుపల్లి గ్రామానికి చెందిన విశ్వనాథరెడ్డి కుమార్తె రోషిణి వివాహం పెన్నానది. ఒడ్డున గల ఓ ఫంక్షన్ హాలులో జరుగుతోంది. పెళ్లి కుమార్తె రోషిణి అక్క సృతికి చెందిన రూ. 25లక్షలు విలువ గల 38 తులాల రెండు వడ్డానాలు చోరీకి గురయ్యాయన్నారు. రాత్రి రిసెప్షన్కు వేసుకొని గదిలో భద్రపరిచిందన్నారు. ఉదయం కని పించకపోవడంతో భయాందోళనకు గురయ్యారన్నారు. దీంతో సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఆర్సీ వెంకట్రామిరెడ్డి ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. ఫిర్యాదుపై వెంటనే స్పందించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టడంపై పెళ్లి బృందం అభినందనలు తెలియజేశారు. త్వరలోనే కేసును చేధిస్తామని సీఐ య గంధర్ తెలిపారు.

## డెంగ్యూ మలేరియా రహిత మండలంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయం

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పరిసరాలు పరిశుభ్రముగా ఉంచుకోవడము వల్ల ప్రాణాంతక డెంగ్యూ, మలేరియా వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని హీరేహల్ ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ గుణపాటి శ్రావణ్ కుమార్ , మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలియజేశారు. శుక్రవారం హీరేహల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లోని మదన హల్లి గ్రామం లో ఆరోగ్య శిభిరం నిర్వహించారు. అనంతరం గ్రామంలో దోమల నివారణకై చర్యలను చేపట్టారు..దోమల లార్వా నివారణకు నిల్వ నీటి లోను మరియు డ్రేనేజీ కాల్వలో అబెట్ మందును పిచికారి చేయించారు. ఇళ్ళ లో దోమల నివారణకై పైరిత్రమ్ మందును ను పిచికారి చేయించారు.ఇంటి ఇంటి కి తిరిగి నీటి తొట్టె లో లార్వా ను గుర్తించి వాటిని పారాబోయించారు . ఈ సంద్భంగా వారు ప్రజలకు అవగాహన కల్పిస్తూ దోమలు వారము కంటే ఎక్కువ రోజులు నిల్వ ఉన్న నీటి లోనే తమ గుడ్లను పెడుతాయని, ముఖ్యంగా డెంగ్యూ ను కల్గించే దోమ మంచి నీటిలోనే పుడుతుందని , కావున మంచి నీరు నిల్వ ఉన్న తొట్టెలు ,డ్రమ్ములు వంటి వాటిలోని నీటిని వారానికి ఒకసారి



పారబోసి పొడి బట్ట తొ తుడిచి ఆర బెట్టుకోవాలని దీని వల్ల దోమలను గుడ్డు, లార్వా దశలోనే పుట్టకుండా చంపివేయవచ్చునని సూచించారు. నీటి తొట్టెలు మీద మూతలను బిగించుకోవా లనీ సూచించారు.డెంగ్యూ ను కల్గించే దోమ పగటి పూట కుడు తుంది, కావున పిల్లలకు పగటి పూటకూడ శరీరం పూర్తి గా కవర్ అయ్యే విధంగా దుస్తులు వేసుకోవాలని సూచించారు.ఇంటి పరిసరాల్లో వాడి పడేసిన కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ గ్లాసులు, టైర్లు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, దోమ కాటు కు గురి కాకుండా దోమ తెరలు వాడాలని తెలిపారు. ఇంటి కిటికీలకు మెష్ బిగించుకోవాలనీ సూచించారు.జ్వరం వచ్చిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం నకు వెళ్లి చూపించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని రకాల పరీక్షలు ఉచితం అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎం పీ ఎచ్ ఈ ఓ రాజశేఖర్, హెల్త్ సూపర్ వైజర్ శాంతకుమారి ,గ్రామ సర్పంచ్ , ఏ ఎన్ ఎం పార్వతి, ఎం ఎల్ ఎచ్ పీ భువనేశ్వరి ,హెల్త్ అసిస్టెంట్స్ శివ ,గురునాథ్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోలూరు గ్రామంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభించిన తహశీల్దార్ బ్రహ్మయ్య



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలంలోని లోలూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహిం చినట్లు తహశీల్దార్ బ్రహ్మయ్య తెలియజేశారు.గ్రామంలోని ఎస్సీ కాలనీలో రెవెన్యూ సదస్సు పై భారీ ర్యాలీ నిర్వహించి కాలనీలోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలు అందించిన ప్రతి ఫిర్యాదు 45 రోజులలో పరిష్కారం చూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతపురం సూపరెంటెండ్ ఇంజనీర్ పంచాయతీ రాజ్ అధికారి మహమ్మద్ జహీర్ అస్లాం, తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీఓ నిర్మలా కుమారి, మండల విస్తరణ అధికారి వెంకట లక్ష్మి, రీసర్వే డిప్యూటీ తహశీల్దార్ పునీత్ కుమార్, మండల సర్వేయర్ స్టీఫెన్ వర కుమార్ ఎంపీటీసీ మొరార్జీ, టిడిపి నాయకులు చౌదరి, ఓబులేసు నాయుడు , కొండయ్య, మదిరేపల్లి రమణ, నారాయణస్వామి, వివిధ శాఖల అధికారులు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో అన్ని సేవలు ఉచితమే

### - డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని అన్ని ఆసుపత్రులలో సేవలు ఉచితమేనని డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్(సీహెచ్ సీ)ను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వ్యాధులతో ఆసుపత్రికి వచ్చిన ప్రతి రోగికి ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా ఉచితంగా అందజేస్తామన్నారు. ప్రతి ఒక్క వ్యాధిగ్రస్తుడు ఆయూష్మాన్ భారత్ ద్వారా లాగిన్ అవ్వాలన్నారు. వైద్యసేవలు ఆన్లైన్ ద్వారా డిజిటలైజ్డ్ చేయబడతాయన్నారు. ఇతరుల మాటలు నమ్మి ఎలాంటి సర్టిఫికెట్లకు డబ్బులు ఇవ్వరా దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ శివకార్తీన్రెడ్డి, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## 45 రోజుల్లో భూ సమస్యలకు పరిష్కారం

▸▸ మొదటి పేజీ తరువాయి

తెలిపారు. ఈ రోజు నుంచి జనవరి 8వ తేదీ వరకు 33 రోజులపాటు సుమారు 17 వేల 564 గ్రామాలలో సదస్సులు జరగనున్నాయి. ప్రతి ఒక్కరూ తమ భూముల రికార్డులను ఒకసారి పరిశీలించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. సర్పంచులతో గ్రామీణ ప్రజలు పనులు చేయించుకోవాలని ఆ బాధ్యత మీ పైన ఉన్నదని తెలిపారు. జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో కూడా సదస్సులను నిర్వహిస్తామన్నారు. వీలైనంత వరకు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు ప్రతి అర్జీకి రసీదును అందజేస్తామన్నారు. చిన్న సమస్యపైన కూడా అర్జీ అందజేయవచ్చునన్నారు. సదస్సులు ముగిసిన 45 రోజుల్లోగా వచ్చిన వినతులను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఆర్డిఓ ఆనంద్, మండల స్పెషల్ ఆఫీసర్ అశ్వర్థ నాయక్, సర్పంచ్, ఎంపీటీసీ వెంకటేష్, లింగప్ప, ఎంపీడీఓ విజయలక్ష్మి దేవి, ఎమ్మార్వో రెడ్డి శేఖర్, రెవిన్యూ సిబ్బంది, స్థానిక మండల టిడిపి నాయకులు మండల కన్వీనర్ సిద్ధ లింగప్ప, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డివి ఆంజనేయులు, మాజీ జెడ్పిటిసి వెంకట రాముడు, మాజీ ఎంపీపీ వెంకటేశులు, చల్లాపల్లి సంజీవరెడ్డి, చాలాకూరు భాను కీర్తి, బీలేనాయక్, చెన్నాపురం ఆంజనేయులు, కుళ్లాయప్ప, జనార్ధన్, ఆన్సర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరవకొండ అర్బన్ సీఐగా బి.మహానంది బాధ్యతలు స్వీకరణ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ అర్బన్ సీఐగా బి. మహానంది శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ సీఐ బి మహానంది మాట్లాడుతూ అర్బన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే అలాంటి వారిని ఉపేక్షించేది లేదని అన్నారు. మట్కా, జూదం, గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా లాంటి వాటిని ఉక్కు పాదంతో అణచి వేస్తామని వెల్లడించారు. బాధితుల పక్షాన నిలిచి బాధ్యతగా విధులు నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. నరసింహస్వామి సన్నిధిలో అర్బన్ సీఐ బి మహానంది కొత్తగా భాధ్యతలు తీసుకున్న ఉరవకొండ అర్బన్ సీఐ బి.మహానంది శుక్రవారం పెన్నహొబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి దర్శనార్థం వచ్చిన సీఐ బి మహానందిని ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్ సాదర స్వాగతం పలికారు. ఆయన పేరు మీద అర్చకులు రామకృష్ణ స్వామి చెంత ప్రత్యేక పూజలు జరిపారు. స్వామి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్వామి విశిష్టత, ఆలయ చరిత్ర ను సీఐకు అర్చకులు వివరించారు.

## లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పై అవగాహన



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టర్ మరియు మ్యాజిస్ట్రేట్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గుంతకల్ వారి సూచన మేరకు ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి యుగంధర్ ఆధ్వర్యంలో పీపీ యూనిట్ డాక్టర్ కళ్యాణ్ సమక్షంలో శుక్రవారం ఆర్ఎంపీలు మరియు పిఎంపి లకు గర్భస్థ బిడ్డ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 పై అవగాహన కార్యక్రమాన్ని ఏరియా ఆసుపత్రి గుంతకల్లు నందు ఏర్పాటు చేశారు. డాక్టర్ జయవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అధికంగా అబార్షన్ చేసుకోవడం వల్ల వంధత్వము మరియు పూర్తిగా గర్భసంచినే కోల్పోవాల్సి వస్తుంది అనే విషయాన్ని మీ దగ్గరికి వచ్చిన గర్భవతులకి తెలియజేయాలని తెలిపారు. అలాగే డాక్టర్ కళ్యాణ్ మాట్లాడుతూ చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తప్పు చేస్తే ఎవరికైనా శిక్ష తప్పదని, శిక్ష నుంచి తప్పించుకోలేరని తెలిపారు. డాక్టర్ సుజాత మాట్లాడుతూ తల్లి బిడ్డల యొక్క క్షేమం దృష్టిలో ఉంచుకొని మానవతా దృక్పథంతో వారిని సరైన వైద్యం అందించే వైపుగా పంపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్నెంట్ డాక్టర్ ఆజేంద్ర, డాక్టర్ అరుణ, డాక్టర్ హరిత, ఆరోగ్య విద్యా బోధకుడు సత్యనారాయణ, వేణుగోపాల్, రజాక్ పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందిద్దాం

▸▸ **మొదటి పేజీ తరువాయి** అధికం చేయాలని, కాంట్రాక్టు/అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల తరహాలో పి.ఎఫ్ వర్తింపజేయాలని, పదవీ విరమణ పొందేరోజున మిగితా హెూంగార్డుల శాలరీ నుండీ ఇచ్చే మొత్తాన్ని పెంచాలని, ఐ.డి కార్డులు జారీ చేయాలని... ఇలా వివిధ సమస్యలపై పిటీషన్లు ఇచ్చారు. ఈ సమస్యలన్నింటినీ సమగ్రంగా విని సాధ్యాసాధ్యాలను బట్టి త్వరితగతిన పరిష్కారం చూపుతామని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాజ్ బాషా, అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేష్, ఏ.ఆర్ డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి, సి.ఐ లు శ్రీకాంత్, శేఖర్, ఆర్ ఐ రాముడు, ఆర్ ఎస్ ఐ లు జాఫర్, మగ్బూల్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, లక్ష్మీనారాయణ, ఆనంద్, మసూద్, రిపీటర్ నాగరాజు, జిల్లాలోని హెూంగార్డులు, ఏ.ఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు

### భూవివాదాల పరిష్కారమే లక్ష్యంగా...

# రెవెన్యూ సదస్సులు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా గ్రామస్థాయి నుంచి అన్ని ప్రాంతాల్లో భూవివాదాల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం రెవెన్యూ సదస్సుల నిర్వహణకు చర్యలు చేపట్టిందని, ఉరవకొండ తహశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా, ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉదయం 10గంటలకు మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో తాసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా ప్రత్యేక అధికారులతో కలిసి రెవెన్యూ సదస్సు ఏర్పాటులో భాగంగా గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో డిసెంబర్ 6 నుంచి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ గ్రామ సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ సభలో భూములకు సంబంధించి అన్ని రకాల రికార్డులను ప్రదర్శనలో ఉంచారు. భూ సమస్యలు, వివాదాలకు సంబంధించిన వాటిపై బాధితుల నుంచి అధికారులు అర్జీలు స్వీకరించారు. సంబంధిత అర్జీలకు రసీదులను సమర్పించి, అప్పటికప్పుడే ఫిర్యాదులను ఆన్లైన్లో నమోదు చేశారు. భూ సమస్యలకు సంబంధించి రైతులు 24 వినతులను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దాదాపు రీసర్వేకి సంబంధించి ఫిర్యాదులుగా అధికారులు వాటిని గుర్తించారు. తమ సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని అధికారులు రైతులకు తెలిపారు. మధ్యాహ్నం వెలిగొండ గ్రామంలో రైతు సదస్సును ఏర్పాటు చేసి రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, దేవదాయ శాఖ ప్రత్యేక అధికారి విజయ్ కుమార్, వీఆర్వోలు ప్రహల్లాద రావు, ఉల్లిగప్ప, షేక్ లాల్ భాష, రీ సర్వే డిటి పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, మండల పరిషత్ ఏవో శంకర్, సచివాలయ గ్రామ సర్వేయర్లు వినోద్, హేమంత్ , స్థానిక తెదేపా నాయకులు పి. నరేష్, సోంపల్లి రామాంజనేయులు, కృష్ణమూర్తి, కాంతప్ప, వెంకటేశులు, మీనుగ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

---

### మామిడి తోటలలో సస్యరక్షణ పద్ధతులు,

## యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు

**కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త డా యుగంధర్**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** బ్రహ్మసముద్రం మండల పరిధిలోని శుక్రవారం సూగేపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్ యుగంధర్ ఆధ్వర్యంలో రైతు రమేష్ వ్యవసాయ క్షేత్రంలో మామిడి తోటలలో సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మామిడి తోటలలో అధిక దిగుబడులకై పూత దశలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు గురించి రైతులకు క్షుణ్ణంగా వివరించడం జరిగింది. పూత రావడానికి 13045 ద్రావణాన్ని లీటరు నీటికి ఐదు గ్రాములు చొప్పున పిచ్చికారి చేసుకోవాలని పూత దశలో వచ్చు రసం పీల్చు పురుగులైన తేనె మంచు తామర పురుగులు నివారణకు దయామిక్ సిమ్ 0.3 గ్రా లీటరు నీటికి కలుపుకొని పిచికారి చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా తెగుళ్ల నివారణకు కార్బెండిజం 2.5 గ్రా లీటర్ నీటికి కలుపుకొని మామిడి పంటకు పిచ్చికారీ చేసుకోవాలని వీటితోపాటు సూక్ష్మ పోషకాల నివారణకు సూక్ష్మధాతు మిశ్రమం ఐదు గ్రాములు చొప్పున లీటర్ నీటికి కలుపుకొని పచ్చిపూత దశలో మరియు గోలికాయ దశలో పిచికారి చేయవలెనని అన్నారు. పూత దశ కాయ పెరిగే దశలు చేపట్టవలసిన ఎరువుల యాజమాన్యం నీటి యాజమాన్యం గురించి రైతులకు వివరించారు. అంతేకాకుండా క్షేత్ర సందర్శనలో భాగంగా మామిడి తోటలో సందర్శించి చీడపీడల నివారణకు తగు జాగ్రత్తలను రైతులందరూ పాటించాలని తెలిపారు. ముఖ్యంగా ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం గురించి తెలిపారు. ఈ నెల 15వ తేదీ లోపల రబీ సీజన్ నందు మామిడి టమోటా వేరుశనగ, మొక్కజొన్న, వరి, శనగ పంటలు సాగు చేసిన రైతులు మీసేవ కేంద్రం నందు గాని సిహెచ్సి సెంటర్ నందు గాని ప్రీమియం చెల్లించాలని అన్నారు. 2024 25 సీజన్ నందు పంటలు సాగుచేసిన రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ తీసుకుని మీ పరిధిలోని రైతు సేవ కేంద్రాలకు వెళ్లి పంట నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారులు ఎస్ గౌసియా కృష్ణ తేజ కళ్యాణదుర్గం ఆర్ ఎస్ కే సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

## అంబేద్కర్ జీవితం

# అందరికీ ఆదర్శం..

**జేఎన్టీయూఏ ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు..**

**అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఆచార్యులు**





**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిపాలన భవనంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్ర పటానికి ఇంచార్జ్ ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, ఉపకులపతి ఓఎస్డి ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తో పాటు యూనివర్సిటీ ఉన్నతాధికారులు సిబ్బంది పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, అంబేద్కర్ ఆర్థికవేత్త, న్యాయ కోవిదుడు, రాజనీతిజ్ఞుడు, అంటరానితనం వివక్షలపైపోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, స్వంతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడు, వృత్తి రీత్యా న్యాయ వాది అని తెలిపారు. భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహా మేధావిగా, ఆ మహనీయునికి భారత రత్న అవార్డును భారత ప్రభుత్వం ఇవ్వడం అత్యంత అభినందనీయం అని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయనలోని విశిష్ట వ్యక్తిత్వం, సమయపాలన, నీతి నిబద్ధతను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు ఆచార్య భానుమూర్తి, ఆచార్య సత్యనారాయణ, ఆచార్య నాగ ప్రసాద్ నాయుడు, ఆచార్య సురేష్ బాబు, ఆచార్య ఈశ్వర్ రెడ్డి, ఆచార్య పద్మ సువర్ణ, ఆచార్య వైశాలి ఘోర్పడే, ఆచార్య శివ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వసుంధర, ఆచార్య కిరణ్మయి, డాక్టర్ శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎం. అంకారావు, డాక్టర్ శ్రీధర్, పి ఆర్ ఓ డాక్టర్ ఓం ప్రకాష్, ఏ ఆర్ లు, భోధన, భోధనేతర సిబ్బంది, ఔట్సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

---

### కూటమి ప్రభుత్వం వచ్చాకే

# రోడ్లకు మోక్షం వచ్చింది

▸▸ మొదటి పేజీ తరువాయి



చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణాలకు నిధులు విడుదల చేశారన్నారు. అలాగే రోడ్ల మరమ్మత్తులు కూడా చేపట్టారన్నారు. ఒక్క చెన్నేకొత్తపల్లి మండలంలోనే సుమారు 3కోట్లకు పైగా నిధులు మంజూరు చేశారంటే.. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఏ విధంగా పని చేస్తుందో అర్థమవుతోందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులు నాణ్యతగా చేయాలని.. లేదంటే బిల్లులు రావని ఆమె స్పష్టం చేశారు. అంతకముందు ఆమె చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక టీడీపీ నాయకులతో కలసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆ రోజు అంబేద్కర్ రాజ్యంగం రాయకపోయి ఉంటే.. కొన్ని వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగేదన్నారు. ఆయన ఏ ఒక్క వర్గానికి చెందిన వ్యక్తో కాదని.. ఆయన అందరివాడన్నారు. మరోవైపు శనివారం జరగనున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి హాజరు కావాలని మోడల్ స్కూల్, జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే పరిటాల సునీతను ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి, సికేపల్లి పంచాయతీ అధ్యక్షుడు చెన్నకేశవ గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ అంకె అక్కులప్ప, మరియు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### నేడు నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ

**పాల్గొననున్న ఎమ్మెల్యే కాలవ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణం , బీటీపీ లేఅవుట్ లో నూతనంగా నిర్మించబోయే శ్రీ అయోధ్యకళ్యాణ సీతారాముల ఆలయ నిర్మాణానికి నేడు భూమిపూజ చేయనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు బంగి ఉమాశంకర్ యాదవ్ తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమాన్ని రాయదుర్గం ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా శనివారం ఉదయం 11.30 గంటలకు భూమి పూజచేసి ప్రారంభించ నున్నట్లు ఆయన తెలిపారు. ఈ దైవకార్యక్రమానికి ఇప్పటికే అందరినీ ఆహ్వానించినట్లు తెలిపారు. భూమి పూజ అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం అనంతరం ప్రముఖుల ప్రసంగం ఉంటుందన్నారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ ఉంటుందని ఆయన తెలిపారు. అంతకు మునుపు ఉదయం 6.15 గంటలకు హెూమాది కార్యక్రమాలు, 10.30 గంటలకు గ్రామబొడ్రాయి(నాభిశిల) ప్రతిష్టాపన కార్యక్రమం ఉంటుందన్నారు. కావున పురప్రముఖులు, ప్రజలు, భక్తులు పాల్గొనాలని ఆలయకమిటీ అధ్యక్షులు కోరారు.

---

### ట్రాక్టర్ పనిముట్ల చోరీపై కేసు నమోదు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోనే గొడశాలపల్లి గ్రామ శివారులో ఓ కలం దొడ్డి లో ఉన్న ట్రాక్టర్ పనిముట్లను చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని గ్రామస్తుల సహకారంతో పోలీసులు పట్టుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి రాయదుర్గం మండలం టి వీరాపురం గ్రామానికి చెందిన చెన్నకేశవ ( నిందితుడు పై ) కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ నాగరాజు పాల్గొన్నారు.

---

### నేడు 1740 పాఠశాలలో

## మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్..



**ఆహ్లాద వాతావరణం లో నిర్వహించాలి..**

**విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఈ సమావేశం దోహదం కావాలి..**

**జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు పిలుపు**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1740 ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ బాబు తెలిపారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పండుగ వాతావరణం లో ఈ సమావేశాన్ని నిర్వహించాలని డిఇఓ సూచించారు. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ.. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల తరహాలో ప్రభుత్వ విద్యా రంగంలోనే మొట్టమొదటిసారి హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్ తో విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించే విధంగా ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహణను తీసుకున్నారని, కావున ప్రతి ఒక్కరూ ఈ పిటిఎం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిఇఓ ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు.

---

## ఆర్ఎంపీల వైద్యం అరికడతాం

▸▸ మొదటి పేజీ తరువాయి




సేవలకు సంబంధించి కేసు షీటు, కెమెరా విజివల్స్ అందజేయాలని తెలియజేశామన్నారు. అలాగే మండలంలో ఆర్ఎంపీ వైద్యుల నిర్లక్ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గుర వుతున్నారని తెలిసిందన్నారు. అలాంటి ఆర్ఎంపీ వైద్యులపై చర్యలు తీసుకునేం దుకు స్పెషల్ డ్రైవ్ చేపడతామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్తో ఆర్ఎంపీల ఆటలు కట్టడి చేస్తామన్నారు. డీఎం అండ్ హెచి వచ్చిన విషయం తెలుసుకొని ఆర్ఎంపీ వైద్యుల్ తమ ప్రథమ చికిత్సా కేంద్రాలు మూసివేయడం విశేషం. డీఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ ఈబీ దేవి, డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ జిల్లా కేంద్రానికి బయలుదేరగానే ప్రథమ చికిత్సా కేంద్రాలు టక్కున తెరచుకోవడం గమనార్హం. ఆర్ఎంపీ వైద్యులు తీరు పామిడిలో చర్చనీయాంశంగా మారింది. బాధితునికి న్యాయం చేయాలని ప్రజలు ఆమెను కోరారు. దీనిపై ఆమె సానుకులంగా స్పందించారు.

## అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించడం యువత కర్తవ్యం

### అంబేద్కర్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే కాలవ



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** భారత దేశానికి లిఖిత రాజ్యాంగాన్ని అందించి మనకు మార్గదర్శనం చూపిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తిని కొనసాగించడమే నేటి యువత ముందున్న కర్తవ్యమని ప్రభుత్వ విప్ , రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రాజ్యాంగం లేకపోయి ఉంటే బడుగు, బలహీన వర్గాలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం ఉండేవి కావని అనిపిస్తోందన్నారు.జీవించే స్వేచ్ఛ, మతాలను స్వీకరించి, అనుసరించే స్వేచ్ఛ ఒక్క భారతదేశంలోనే సాధ్యమన్నారు. అంబేద్కర్ బాటలోనే ఎన్డీఏ కూటమి పాలన సాగిస్తోందన్నారు. అణగారిన, వెనుకబడిన తరగతులకు సముచిత స్థానం కల్పించి గౌరవిస్తున్నట్లు తెలిపారు.కూటమి ప్రభుత్వంలో అన్నికులాలను, మతాలను గౌరవించి, పేదరికం లేని సమాజం కోసం టీడీపీ జాతీయ నాయకుడు నారా చంద్రబాబు, యువనాయకుడు నారా లోకేష్ అవిరళ కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ చిన్నికృష్ణ, జిల్లా కార్యదర్శులు వెంకటేష్, గ్యాస్ కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు మల్లికార్జున, మద్దానప్ప, రైటర్ రామాంజినేయులు, రమేష్ , మంజునాథ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## మీ భూమి మీ రక్షణ కోసమే రెవెన్యూ సదస్సులు

### - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు




**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రజల భూములకు రక్షణ కల్పించే విధంగా మీ భూమి మీ హక్కు అనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వచ్చిందని తెలుగుదేశం పార్టీ రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు అన్నారు. కనేకల్ మండల పరిధిలోని ఉడేగలం గ్రామమునందు శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు సందర్భంగా ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం ప్రజల కోసం ప్రజారక్షణ కోసం శ్రమిస్తున్న ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రోడ్లు అభివృద్ధి పనులతో పాటు ప్రజల హక్కులను రక్షణ కల్పించే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ప్రజల భూములకు రక్షణ లేకుండా చేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ యాక్టర్ రద్దు చేశామన్నారు. మీ భూమి మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రామింగ్ యాక్ట్ ను ప్రవేశ పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, తహశీల్దార్ పని కుమార్, కన్వీనర్ కలేకుర్తి లాలప్ప, ఆనంద రాజులు, ఎస్కే మల్లికార్జున, జయరాము చౌదరి, నరేంద్రబాబు, రుద్రముని, కవిటు మాబు, మారుతి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి శతరుద్రాభిషేకం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పురాతన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో షష్ఠి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయని ఆలయాధికారి అంగడాల కృష్ణయ్య ఆదేశాల మేరకు అర్చకులు పివి నాగరాజు శర్మ, పివి దివాకర్ శర్మ శుక్రవారం స్వామి వారికి విశిష్ట పూజలు జరిపారు. షష్ఠి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి 108లీటర్ల పాలతో శత రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం నవ గ్రహ పురస్కర రుద్ర స్వాహాకారం, స్వామి వారి మహామంగళ హారతి తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం లగ్నపత్రిక, నాగమండలాధారణ, కుంకుమార్చన, అష్టావాదాన సేవ, మహామంగళహారతి, తదనంతరం తీర్థ ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. షష్ఠి ఉత్సవాలను పురస్కరించుకొని పెద్ద ఎత్తున భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు వి శివకుమార శర్మ, కార్యనిర్వాహకులు కె రామారావు, డిఆర్ కెకె ప్రసాద్, తదితరులు పాల్గోన్నారు.

## అందరూ దూరమై ఫ్లెక్సీ కట్టే వారే కరువై..

# మాజీ మాజీ.. అవినీతి మథనం!

- మున్సిపల్ చైర్మన్, ఎమ్మెల్యేగా నాటి అవినీతి తెరపైకి
- ఉనికి కోసం ఏదో ఒక పదవి కోసం అధిష్టానం వద్ద ఆగని పైరవీలు
- లీజుల పేరుతో విలువైన స్థలాలు కా'జేసీ రూ.కోట్లు వెనకేసినా ఆరోపణలు
- ఇది ఓ అర్బన్ మాజీ ఎమ్మెల్యేపై వస్తున్న అవినీతి దుమారం



**పైన పటారంలోన లొటారం అన్నది ఆ నేతను చూస్తే బహుశా ఇదేనా అని అందరికీ ఆశ్చర్యం కలగక మానదు. మొదటి నుండి ఆయనది అదే పంథా. ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీని ఎదుగు పొదుగు లేకుండా తాను మాత్రం ఎదిగి అక్కడి నుండి జారుకున్న సంఘటనలు ఎన్నో. ఆయన అధికారంలో ఉంటే ప్రతిపక్షాన్ని ప్రశ్నించకుండా ..**

**లోలోన పైరవీలు చేసుకోవడంలో సిద్ధహస్తుడు. మొత్తంగా చెప్పాలంటే నీడనిచ్చి ఫలాలు ఇచ్చే కన్నతల్లి లాంటి రాజకీయ పార్టీ లాంటి చెట్టును సైతం కొమ్మ మీద కూర్చొని కాదు వేళ్ళతో పాటు కొట్టేస్తూ ఆనందాన్ని పొందడంలో ఈయనకు ఈయనే సాటి.**

**అనంతపురం, మేజర్ న్యూస్:**

**ఎవరా మాజీ ప్రజా ప్రతినిధి అన్న ఆ వివరాలు తెలియాలంటే మీరు ఈ కథనం చదవాల్సిందే.**

అనంతపురం అర్బన్‌లో ఆ మాజీ ప్రజా ప్రతినిధి మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా ప్రజానీకానికి సుపరిచితుడే. మున్సిపల్ మాజీ చైర్మన్ గా, మాజీ ఎమ్మెల్యేగా అనంత అర్బన్‌లో ఆయన చేసిన అభివృద్ధి మాత్ర మే ప్రజలకు తెలిసేది. అయితే ఆ గోరంత అభివృద్ధిలో కొండంత అవినీతి దాగి ఉంది అన్నది కొన్ని పత్రికలు రాతలతో బహిర్గతం చేసే తప్ప అందులోని అసలు విషయాలు వెలుగులోకి అలా అలా వచ్చాయి. మున్సిప ల్ చైర్మన్ గా, మాజీ ఎమ్మెల్యేగా చాలా అవినీతి చేశాడని తెలిసింది. మున్సిపల్ చైర్మన్ గా ఉన్న సమయంలో అనంత నగరంలోని విలువైన స్థలాలు లీజుల పేరుతో మాయం చేశారని, ఆ లీజుల ఫైలు కూడా అనంత నగరపాలక కార్యాలయంలో లేకుండా చేశారన్న బహిరంగ విమర్శలు నేటికీ వినిపిస్తున్నాయి. ఆయన అధికారం లో ఉన్నప్పుడు మాత్రమే గుర్తొచ్చే ఆ శ్రమదానం మాటునే అన్ని వర్గాలను అటువైపు మళ్ళించి నగరంలోని విలువైన ప్రభుత్వ స్థలాలను ఆయన పరం, ఆయన అనుచరుల పరం చేసుకున్నాడని విశ్వసనీయ వర్గాల సమాచారం. అదేవిధంగా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సొంత పార్టీకే వెన్నుపోటు పొడిచేలా అర్బన్ లో అభివృద్ధిని కుంటూ పొడిచి వర్గ పోరుకు తావిచ్చేలా వ్యవహారం నడిపారని సొంత పార్టీ వారే విమర్శించారు. అనంత అర్బన్ పరిధిలో అద్భుతంగా సాగాల్సిన అభివృద్ధిని అప్పట్లోనే అడగడుగునా అడ్డగించి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఈ నియోజకవర్గాన్ని మార్చాలని సొంత పార్టీ వారే విమర్శిస్తున్నారు. ఆయననూ ప్రశ్నించిన, ఆయన అవినీతిని వేలెత్తి చూపిన సొంత పార్టీ కార్యకర్తలు, నాయకులపైనే అక్రమ కేసులు పెట్టి వేధించారన్న అపనిందలు కూడా లేకపోలేదు. ఆ అవినీతి ఆరోపణలు, సొంత పార్టీ వారిపై పెట్టించిన అక్రమ కేసులే నేడు ఆయనకు రాజకీయ సమాధికి దారితీశాయని తెలిసింది. ప్రస్తుతం కూడా తాను అదే పంథాను కొనసాగిస్తూ లేనిపోనివి అధిష్టానానికి వల్లేవేస్తూ అనంత అర్బన్ పరిధిలో అభివృద్ధికి మళ్లీ ఆటంకాలు సృష్టించేలా ప్రయత్నాలు చేస్తున్నారని తెలిసింది.

### మాజీ ఎమ్మెల్యే పై వస్తున్న అవినీతి దుమారపు ఆరోపణల్లో మచ్చుకు కొన్ని!!

అనంతపురం నగరంలోని రాంనగర్లో గల ఆయన నివాసానికి అనుకొని ఉన్న బహుళ భవంతి కింది వైపు కమర్షియల్ కాంప్లెక్స్ ను హౌసింగ్ సొసైటీ పేరుతో ( ప్రభుత్వ భూమి అని తెలిసింది) తన పరం చేసుకుని బాడుగలకు ఇచ్చి సొంత ఖజానా నింపుకుంటున్నారనే ఆరోపణ ఉంది. అదేవిధంగా ఆయన ఇంటి ఎదురుగా అప్పట్లో ఈ సేవ కేంద్రం ( ప్రభుత్వ భూమి) భవంతిని నేటికీ ఆయన పరిధిలోనే ఉంచుకున్నారని, లీజు స్థలంలో భాగంగానే మారుతి నగర్ లో విలువైన ప్రభుత్వ స్థలాల్లో ఒకచోట అతిపెద్ద అపార్ట్మెంట్ నిర్మాణం చేసి ప్లాట్లుగా అమ్మేస్తున్నారని, దానికి పక్కనే ఓ నర్సింగ్ కళాశాల స్థలాన్ని కూడా తన పరిధిలో ఉంచుకున్నారని సమాచారం. ఇదేకా క మరెన్నో ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే... ఆయన మాజీ మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఇచ్చిన మీడియా స్టేట్మెంట్లు, ఆ సమయంలో ఆధారాలతో ప్రచురించిన కొన్ని పత్రికా కథనాలు, ఆయన సమయంలో శ్రమదానం మాటున చేసుకున్న బిల్లులు, జరిగిన అభివృద్ధి అందులో జరిగిన అవినీతి మొత్తాన్ని నిఘా వేసి పరిశీలిస్తే కొండంత అక్రమాలు, అవినీతి జరిగిందనీ అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. ప్రస్తుత అధికార పార్టీకి చెందిన ఆ మాజీ ఎమ్మెల్యే, ఆ మాజీ ప్రజా ప్రతినిధికి సంబంధించి నగరంలో విలువైన భూముల లీజులు, అక్రమాలు,అవినీతి లోగొట్టును మరో కథనంలో 'మేజర్ న్యూస్' పాఠకులకు వివరించే ప్రయత్నం చేస్తుంది.

## మా పాఠశాల గర్వించదగిన విజయాన్ని సాధించింది

### - కరస్పాండెంట్ వేముల శ్రీనివాస్

### శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాలకు 'ఇటి టెక్ ఎక్స్ ట్రయల్‌బజార్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ 2024-25 అవార్డు'

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ హైస్కూల్ 'ఇటి టెక్ ఎక్స్ ట్రయల్‌బజార్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ 2024-25 అవార్డు' పురస్కారాన్ని అందుకుందని కస్పాండెంట్ వేముల శ్రీనివాస్ తెలిపారు మా పాఠశాల అవార్డు తీసుకున్నందుకు గర్వపడుతున్నామని కరస్పాండంట్ వి శ్రీనివాసులు తెలిపారు. ఈ అవార్డు హైదరాబాదులోని హైటెక్ ఎక్స్ లో డిసెంబర్ 6న కరస్పాండంట్ శ్రీనివాసులు అందుకున్నారు. అనంతరం కరస్పాండెంట్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని ఎన్నో వేల పాఠశాలల్లో టాప్ 25 స్టేట్ బోర్డ్ పాఠశాలలో మా సంస్థను గుర్తించి అవార్డు ప్రకటించినందుకు ఇటి టెక్ ఎక్స్ ట్రయల్‌బజార్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అన్ని విభాగాల్లో ఈ ప్రత్యేక గుర్తింపు రావడానికి ప్రధాన కారణం ఎడ్యుకేషన్ డిసిప్లిన్ మాత్రమే అని, పాఠశాలలో ఎన్నో ఇన్నోవేటివ్ ప్రాక్టీసెస్ చేస్తోందని అందుకు గాను




ఇన్నోవేటివ్ ప్రాక్టీసెస్ ఎక్సలెన్స్ అందుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే బెస్ట్ అకాడమిక్ ఎక్సలెన్స్ స్కూల్ గా గుర్తింపు పొందడం పాఠశాల ఉపాధ్యాయుల అంకిత భావానికి నిదర్శనమని కొనియాడారు. ఇన్స్పిరేషనల్ లీడర్‌షిప్‌లో ఎక్సలెన్స్ మరియు లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ విభాగాల్లో కూడా పాఠశాలకు అవార్డు పొందినందుకు ఆనందంగా ఉందని ఒకింత గర్వంగా కూడా ఉందని తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు. పాఠశాల ఇంత క్రమశిక్షణ గా ఉండడానికి హెడమిస్సెస్ శ్రీమతి సుమా శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాలకు అన్ని విధాలుగా సహకరిస్తున్న పిల్లల తల్లి తండ్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# సూర్య వార్తకు స్పందన

## దారి స్థలం ఆక్రమించి పాతిన సిమెంట్ స్తంభాలు తొలగింపు

### – పూర్తి విచారణ జరిపిస్తాం – తహశీల్దార్ మోహన్‌కుమార్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీలోని సర్వే నెం.160-2లోని 2-50 ఎకరాల స్థలములో గురువారం కొందరు స్థలం చుట్టు కంచెవేసి.... మధ్యలో ఉన్న దారి స్థలం ఆక్రమణపై సూర్యదినపత్రికలో శుక్రవారం " దారి స్థలం ఆక్రమించి కంచె ఏర్పాటు" అనే వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు మండల తహశీల్దార్ మోహన్‌కుమర్ స్పందించి శుక్రవారం ఉదయాన్నే అక్కంపల్లి విఆర్వో ప్రసన్న, విఆర్వో రమేష్, సర్వేయర్‌ను ఆ స్థలానికి పంపించారు. వెంటనే పాతిన సిమెంట్ స్తంభాలను సిబ్బందితో తొలగించి పనులను నిలుపుదల చేయించారు. ప్రస్తుత రెవిన్యూ సదస్సుల్లో బీజీగా ఉన్నామని... ఈ దారి స్థలం ఆక్రమణ జరిగిందా... లేదా అనే అంశాలపై పూర్తి విచారణ జరిపి రోడ్డు ఆక్రమణ గురికాకుండా చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ మోహన్‌కుమర్ తెలియజేశారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు



కదిరి రూరల్, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సుల ద్వారా రైతులు భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులను ప్రారంభించినట్లు తాసిల్దార్ మురళీకృష్ణ తెలిపారు. శుక్రవారం కదిరి రూరల్ మండలం లోని పోలేపల్లి నందు తాసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. సదస్సులో రెవెన్యూ సదస్సులు ప్రాధాన్యత వివరించారు. అనంతరం రైతులకు తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారానికి చర్యలు చేపడతామని వివరించారు. రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు పలువురు తమ సమస్యలపై వినతుల రూపంలో తాసిల్దార్ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో కదిరి సత్యనారాయణ, వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎండోమెంట్ అధికారి రాజారెడ్డి, సబ్ రిజిస్టార్ కవిత, వీఆర్వో , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా లేపాక్షిలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి ఎంఆర్‌పిఎస్ నాయకులు శుక్రవారం ఉదయం స్థానిక బస్టాండ్ ఆవరణములో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎంఆర్‌పిఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తదనంతరం నాయకులు మాట్లాడుతూ ఈరోజు దేశంలోని ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే స్ఫూర్తి అని కొనియాడారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆదినారాయణ, ఎంఆర్ఓ నరసింహులు, జి ఎన్ నరసింహులు, పులమతి నారాయణ, బస్టాండ్ నారాయణ, ఎం శివ, గోవిందు, మారేష్ తదితరుల కార్యక్రమంలో పాల్గొన్నారు.

## గర్భిణులకు అన్నదానం

లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి శుక్రవారం రోజు జరిగే పరీక్షలకు విచ్చేసిన గర్భిణీ మహిళలకు రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ అధినేత, సమాజ సేవకులు, లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ తన సొంత నిధులతో సుచికరమైన శ్రేష్టమైన పౌష్టిక ఆహారాన్ని దాదాపు 75 మంది మహిళలకు ఉచితంగా అందజేసే కార్యక్రమం ప్రతి శుక్రవారం లాగే యథా విధిగా నిర్వహించడం జరిగింది. లేపాక్షి ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమానందన్ వారి తల్లి పేరు మీద గర్భిణి లకు భోజనం ఉచితంగా అందజేయడం నా అదృష్టం అని అయన సంతోషం వ్యక్తం చేశారు. గర్భిణీ మహిళలు చైర్మన్ రమానందం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్ర డాక్టర్లు, వైద్య సిబ్బంది, గర్భిణీ మహిళలు, చైర్మన్ రమానందన్ గారి మిత్రమండలి పాల్గొన్నారు.



# ఘనంగా హెూంగార్డుల 62వ వ్యవస్థాపక దినోత్సవం

### – పోలీస్ వ్యవస్థకు మరింత మంచి పేరు తెచ్చేలా విధులు నిర్వహించాలి
### – హెూంగార్డుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి – ఎస్పీ వి. రత్న



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో శుక్రవారం 62వ హెూంగార్డుల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వి.రత్న ఐపీఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మొదట జిల్లా ఎస్పీ కి అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు పూల బొకేను అందజేసి స్వాగతం పలికారు ముందుగా సాయుధ హెూంగార్డుల ప్లటూన్ల నుండీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పరేడ్ పరిశీలన వాహనంపై వెళ్లి ప్లటూన్లను పరిశీలించారు. శాంతికి చిహ్నంగా ఎస్పీ పావురాలను ఎగురవేసి ప్రసంగం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లాలో పోలీసులతో కలిసి హెూంగార్డు లు బాగా విధులు నిర్వహిస్తున్నారు. మీ సేవలు అమోఘమని ఎస్పీ ప్రశంసించారు. 1946 దశకంలో వలంటీర్ వ్యవస్థగా ఏర్పాటైన హెూంగార్డు వ్యవస్థ ప్రస్తుతం పోలీసుశాఖలో కీలకంగా మారిందని హెూంగార్డులు పోలీసుశాఖలో అంతర్భాగం. పోలీసులతో సమానంగా సేవలు అందిస్తుండటం అభినందనీయం ఎస్పీ ప్రశంసించారు. సాధారణ డ్యూటీల మొదలు క్లిష్టతర విధుల వరకు అన్నింటా చక్కగా పని చేస్తున్నారు. పోలీసులకు ఏమాత్రం తీసిపోని విధంగా డ్రైవర్లు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, నేరాల నియంత్రణ, కంప్యూటర్ ఆపరేటింగ్ ఇలా చాలా రకాల విధుల్లో హెూంగార్డుల పాత్ర కీలకం. పనికి తగ్గట్టు రివార్డులు, ప్రశంసలు ఉంటున్నాయి. జిల్లాలో పోలీసులతో పాటు హెూంగార్డుల సంక్షేమం కోసం పలు చర్యలు చేపట్టామని ఎస్పీ తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలో 301 మంది హెూంగార్డులు పని చేస్తున్నారని అందులో 278, మంది పురుషులు, 23మంది మహిళలు పనిచేస్తున్నారని మీకు ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు. అనంతరం హెూంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజేతలకు మెమొంటోలు, ప్రశంస పత్రాలు, అందజేశారు. కార్యక్రమం వ్యాఖ్యాతగా ఆర్ఎస్ఐ వీరన్న ప్లటూన్ కమాండర్ గా గోపాల్ నాయక్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, ఎస్బిసిఐ బాలసుబ్రమణ్యం రెడ్డి, ఏఆర్ఆర్ఐ లు మహేష్, వలి, రవికుమార్, ఎస్బిఎస్ఐ ప్రదీప్ కుమార్, ఆర్ ఎస్ఐ లు వెంకటేశ్వర్లు, వీరన్న , ప్రదీప్ సింగ్, జిల్లాలోని హెూంగార్డులు, ఏఆర్ పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

## తపాలా శాఖ ఉద్యోగులు పురవీధుల్లో ర్యాలీ



కదిరి టౌన్, మేజర్ న్యూస్: తపాల శాఖ ఉద్యోగులు శుక్రవారం పట్టణం లోని అడపాల వీధి అమీన్ నగర్ గాంధీనగర్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు. తపాల శాఖ ఆధ్వ ర్యంలో ఇన్సూరెన్స్ ఆర్ పి ఎల్ ఐ పిఎల్ఐ సేవలు, తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్, సుకన్య సమృద్ధి యోజన పథకం, ఆర్డిఎస్బి, ఎస్ బి పి ఆర్ ఎం తదితర పథకాలను వల్ల కలిగే ప్రయోజ నాలను ప్రజలు సద్వినియోగం చేసు కోవాలని కదిరి సబ్ డివిజన్ తపాలా శాఖ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్ పేర్కొన్నారు. కార్యక్రమంలో తపాల శాఖ ఉద్యోగులు నవీన్ కుమార్, దుర్గాదేవి, బిపిఎంలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ఉత్తమ హెూంగార్డుగా మహబూబ్ బాషా

### – జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అవార్డు అందుకున్న హెూంగార్డు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో పుట్టపర్తి లో నిర్వహించిన 62వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణ పట్ల అంకిత భావం చూపిన పట్నం పోలీస్ స్టేషన్ హెూంగార్డ్ సరితాల మహబూబ్ బాషా కు జిల్లా ఎస్పీ రత్న ఉత్తమ ప్రశంసా పత్రం అందజేశారు. ఉత్తమ హెూంగార్డుగా ప్రశంసా పత్రం అందుకున్న మహబూబాషాను ముదిగుబ్బ, పట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది అభినందించారు. చిత్తశుద్ధి సేవకు గుర్తింపుగా ఈ అవార్డు పొందడం జరిగిందని.. భవిష్య త్తులో మరింత ఉన్నత స్థాయి చేరుకోవాలని సిబ్బంది ఆయనను అభినందించారు.



## రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి, బహుము ఖ ప్రజ్ఞశాలి, ప్రపంచ మేధావి, భారతరత్న, బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ప్రధాన కూడ లిలో ఉన్న ఆయన విగ్రహా నికి ఎమ్మార్పీఎస్, ఎంఈ ఎఫ్ ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఆ మహనీయుడు అంబేద్కర్ అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కోసం రాజీలేని పోరాటాలను, త్యాగాలను, భారత జాతికి అయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలుక అధ్యక్షులు సతీష్ కుమార్, సీనియర్ నాయకులు ఆంజినేయులు, ఎం ఈ ఎఫ్ నాయకులు బాబాయ్య, ఎమ్మార్పీఎస్ పార్లమెంట్ అధ్యక్షులు ఆనంద్, జయసింహా, నాగార్జున, మహేంద్ర, సడ్లపల్లి నాగరాజు, చిరంజీవి, కొట్నూర్ రాజు, లక్ష్మణ్, మురళి, శివ తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపురం శివాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్

హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండలం గొల్లపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవిన్యూ గ్రామ సదస్సుకు విచ్చేసిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ స్థానిక శివాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త చంద్రశేఖర్ రెడ్డి ఆహ్వానం మేరకు జిల్లా కలెక్టర్ ఆలయాన్ని సందర్శించి సంబరపడ్డారు, దాతల సహకారంతో పురాణతమైన శివాలయాన్ని ఇంత సుందరంగా తీర్చి దిద్దడం హర్షించినదగ్గ విషయమని ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు . ఆలయ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని ఆలయ కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే అక్కడే ఉన్న సంబంధిత అధికారులతో మాట్లాడి కల్వర్ట్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామానికి కలెక్టర్ రాకతో ఆలయా రాకపోకలు సునయంగా జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొంటూ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రజా సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సు లక్ష్యం

**- ఎమ్మార్వో సురేష్ బాబు**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సు యొక్క ముఖ్య లక్ష్యము అని తహసిల్దార్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులు మండల పరిధిలోని చిగిచెర్ల గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సభలో ప్రజలు, రైతుల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం ప్రభుత్వ భూములు గాని స్థలము గాని ఎవరైనా ఆక్రమించినచో కఠిన చర్యలతో పాటు తప్పక కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. చట్టపరంగా జీవించే విధానాన్ని గ్రామ ప్రజలు అలవాటు చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ సదస్సులో ఎటువంటి సమస్యలైనా కూడా నిర్ణీత గడువు తేదీలోగా పరిష్కరించబడుతుందని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తోందని, ఏ సమస్య వచ్చినా మా దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు. మొత్తం 12 దరఖాస్తులు రావడం జరిగిందని త్వరలో పరిష్కరించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వే, ఎండోమెంట్ అధికారులు, వీఆర్వోలు, సర్వేయర్లు, ఫారెస్ట్ విభాగపు అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నేడు తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం

**- పాల్గొననున్న ఎమ్మెల్యే పరిటాల సునీత..**
**-ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు హాజరుకావాలని సూచన..**



**రామగిరి మేజర్ న్యూస్:** విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్రంలో గతంలో ఎప్పుడూ లేనివిధంగా నిర్వహిస్తున్న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకొస్తోందని ఇందులో భాగంగా... రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శనివారం ఉదయం 9 గంటలకు రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే సమావేశానికి పరిటాల సునీత హాజరు కానున్నారు. అలాగే ఉదయం 11 గంటలకు రాప్తాడులోని ప్రభుత్వ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒక పండుగ వాతావరణంలో ఈ సమావేశాలు జరుగు తున్నాయని.. ఈ సమావేశాల వలన తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులకు కూడా అనేక విషయాలు తెలుస్తాయన్నారు. తమ పిల్లల చదువులు ఎలా కొనసాగుతున్నాయి. అలాగే పాఠశాలలో పరిస్థితులు ఎలా ఉన్నాయన్నది తెలుసుకోవచ్చన్నారు. ఈ సమావేశాల్లో ప్రతి ఒక్క విద్యార్థి తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలు పూర్వ విద్యార్థులు కూడా పాల్గొని.. ఒక ఆహ్లాదకరమైన వాతావరణంలో కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## పాలసముద్రం పంచాయతీలో చెరువు వేలం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలం పాలసముద్రం పంచాయితీలో చెరువు వేలం పాట నిర్వహించడం జరిగింది. వేలం పాటలో భాగంగా పంచాయితీ సర్పంచ్ అధ్యక్షతన ఈ కార్యక్రమంకు గోరంట్ల మండల ఈఓఆర్డి మరియు పంచాయితీ సెక్రటరీ ఆధ్వర్యంలో జరిగిన వేలం పాటలో పాలసముద్రం గ్రామానికి చెందిన ఎం ఆదిశేషు రూ. 2లక్షల71వేలకు (రెండు లక్షల డెబ్బై ఒక్క వేయి) దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయితీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి



**రొద్దం, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ రూపకర్త బడుగు బలహీనుల అభ్యున్నతి కొరకు అహర్నిశలు అలుపెరుగని పోరాటం చేసిన మహానుభావుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నీరు గంటి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి తోగుట రవిశంకర్ సురేష్, గోపాల్, టైలర్ మారుతి, దళిత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డా బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి ఘన నివాళులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని దండోర నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దండోర నాయకులు స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దండోర నాయకులు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నరసింహామూర్తి, నాగేశ్వరావు, మాగచెరువు సర్పంచ్ నరసింహులు, కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గంగాధర్, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, దండోరా నాయకుల సూర్యనారాయణ, ఆంజనేయులు, జనసేన యూత్ నాయకులు నాగరాజు, అంజనప్ప, నరసప్ప తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన జనసేన నాయకులు



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో చిలమత్తూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏవి రమణ, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ అగ్గి శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షులు కే లక్ష్మణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటాద్రి, కార్యదర్శి బి కిరణ్ కుమార్, సంయుక్త కార్యదర్శి ప్రసన్నకుమార్, కే హరీష్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అయ్యప్పస్వామి విగ్రహ పూత

**-హాజరైన టీడీపీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని కేశవనగర్లో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ పూత కార్యక్రమం శుక్రవారం అం గరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్పఆలయ కమిటీ తో పాటు గురు స్వామి పీజే విజయ్ కుమార్ ఆధ్వర్యంలో అయ్యప్పమాలాధారులు భజనలు, పాటలు ఆలపించారు. అయ్యప్ప పాటలతో భక్తులను మైమరపింపచేశారు. అయ్యప్పస్వామి విగ్రహబంగారు పూత కార్యక్రమానికి నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ హాజరుకాగా ఆయనకు ఆలయ కమిటిసభ్యులు స్వాగతంపలికి శాలువా కప్పి సత్కరిం చారు. అనంతరం విగ్రహ పూత చేతలమీదుగా పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ అదే విధంగా కార్యక్రమానికిఏపీ సీడ్స్ రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కమతం కాటమయ్య, బీజేపీనాయకులు హరీశ్ బాబు, టీడీపీ పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్, అంబటి సనత్, భీమినేని ప్రసాద్ నాయుడు, మాధవరెడ్డి, బోర్ వెల్ మారుతీ రెడ్డి, పట్టణ ప్రముఖులు గడ్డం సాయినాథ్, రామాంజనేయులు పాల్గొన్నారు

## రైతుల సమస్యలను పరిష్కరిస్తాం...

**-డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు**



**రామగిరి మేజర్ న్యూస్:** ప్రతి రైతు సమస్యను సకాలంలో పరిష్కరిస్తామని డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు పేర్కొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతు సమస్యలను పరిష్కరించేందుకు రెవిన్యూ సదస్సులను ఏర్పాటు చేయడం జరిగిందని డిప్యూటీ తహసిల్దార్ సురేష్ బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని గ్రామ సచివాలయం దగ్గర రెవిన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. వీఆర్వో యజ్ఞ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సులో రైతుల అర్జీలను తీసుకున్నామని ఆమె తెలిపారు. ఈ సదస్సుకు రెవిన్యూ- మూడు , రేషన్ కార్డులు- పది హేను, పెన్షన్లు -ఇరవై ఏడు, ఇంటి పట్టాలు- పదహైదు దరఖాస్తులు స్వీకరించినట్లు వీఆర్వో యజ్ఞ తెలిపారు. ఈ కార్యక్రమానికి దేవాదాయ శాఖ అధికారి వెంకటేష్,అటవీశాఖ అధికారి శ్రీనివాసులు , టిడిపి మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు, టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ , గ్రామ కమిటీ అధ్యక్షులు పేపర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు



**ధర్మవరం మేజర్ న్యూస్:** అనంతపురం లోనవంబరు 24వతేదీన ఎస్ఎస్బిఎన్ కళాశాలలోజరిగిన పోటీలలో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరపున ధర్మవరం క్రీడాకారులు ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు ధర్మంబ బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి తెలిపారు. పట్టణానికి చెందిన సంజయ్ పురుషసీనియర్ బాస్కెట్బాల్ జట్టులో స్థానం సంపాధించారు. అదే విధంగా మహిళ సీనియర్ బాస్కెట్బాల్ జట్టుకు కిరణ్మయి, నీక్షశ్రీలు ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ జట్టుకు ఎంపికయ్యారన్నారు. వీరు పశ్చిమగోదావరి జిల్లా మార్టూరు పట్టణంలో రాష్ట్రస్థాయి లో ఈనెల 7వతేదీ నుంచి 10వతేదీ వరకు జరిగే 10వ సీనియర్స్ ఆంధ్రప్రదేశ్ బాస్కెట్బాల్ పోటీలలో పాల్గొంటారన్నారు. దీంతో ఎంపికైన క్రీడాకారులనుశుక్రవారం అసోషియేషన్ అధ్యక్షుడు మేడాపురం రామిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శెట్టిపి జయచంద్రారెడ్డి, కార్యదర్శి వాయల్పాడు హిదయతుల్లా అభినందించారు.రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరచి ధర్మవరంకు పేరు ప్రతిష్టలుతీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## దర్శనమల గ్రామంలో గ్రీవెన్స్ డే

**-పాల్గొన్న బిజేపీ ఇన్చార్జి హరీష్ బాబు**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** దర్శనమల గ్రామం సచివాలయ కార్యాలయంలో శుక్రవారం ఉదయం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది కలిసి ప్రజలకు సేవలు అందించారు. ఈ సందర్భంగా, నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ, "గ్రీవెన్స్ డే" కార్యక్రమం ద్వారా గ్రామాలలో నివసిస్తున్న ప్రజలు తమ సమస్యలను సత్వరంగా ఎలాగైనా పరిష్కరించుకోగలుగుతున్నారని తెలిపారు. అనంతరం హరీష్ బాబు అకస్మికంగా దర్శనమల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రజలకు సమగ్ర ఆరోగ్య సేవలు అందించాలనే ప్రభుత్వ ఒక్క లక్ష్యాన్ని చేరుకోవటానికి ఈ ఆరోగ్య కేంద్రాలు ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. మా ప్రభుత్వం అన్ని అవసరాల్ని తీర్చే దిశగా చర్యలు తీసుకుంటోంది అని హరీష్ బాబు తెలిపారు.తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల యొక్క విద్యా స్థితి, ప్రాథమిక మౌలిక సదుపాయాలు, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల క్షేత్ర సేవలు మరియు పాఠశాల పరిసరాలను సమీక్షించారు. ఈ కార్యక్రమాలలో మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బైక్ పై నుండి కిందపడి యువకుడు మృతి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని బోయపల్లి క్వార్టర్స్ వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తు వాహనం అదుపుతప్పి యువకుడు మృతి చెందినట్లు ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన మేరకు కదిరి పట్టణంలోని నిజాంవలి కాలనీకి చెందిన తరుణ్ సాయి (22) అనే యువకుడు గురువారం రాత్రి గోరంట్లకు చెందిన స్నేహితుడు ఉమేష్ ను బైక్ పై వదిలి వెళ్ళడానికి వెళ్తూ బోయపల్లి క్వార్టర్స్ వద్ద ఏర్పాటుచేసిన స్పీడ్ బ్రేకర్లను కంట్రోల్ చేయలేక వాహనం అదుపుతప్పడంతో కిందపడి తలకు బలమైన గాయమై నట్లు పేర్కొన్నారు. తరుణ్ సాయిని చికిత్సల నిమిత్తం కదిరి ఆసుపత్రికి తరలించడంతో పరిస్థితి విషమంగా ఉందని అనంతపురం సవేరా ఆసుపత్రికి కదిరి వైద్యులు రిఫర్ చేశారు. శుక్రవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



**నంబుల పూలకుంట, మేజర్ న్యూస్** :మండలంలోని స్థానిక బస్టాండ్ నాగలకట్ట వద్ద అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని అంబేద్కర్ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ సంఘం నాయకుడు కిష్ట మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అని కొని యాడారు. పటిష్ట మైన రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే సుస్థిరమైన పాలనను అందజేసిన మహనీ యుడు అంటూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, అంబేద్కర్ నగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి సిపిఎం నాయకులు , ఎంఆర్పి ఎస్ నాయకులు, పాత్రికేయులు, ఎంఈఎఫ్ ఉద్యోగ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కత్తి ఆనంద్, లక్ష్మీపతి, కిష్టప్ప, నరసింహులు, సర్పంచ్ గోవిందు, రామాంజనేయులు, రామకృష్ణ ,సిపిఎం నాయకులు వివి రమణ పాల్గొన్నారు .

## విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు



అగలి మేజర్ న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు శుక్రవారం మెగా పేరెంట్స్ మీటింగ్ లో భాగంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రతి తరగతి పిల్లల తల్లులకు మొదటి బహుమతి , రెండవ బహుమతులను నేడు శనివారం జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్లో ప్రధానం చేయనున్నట్లు హెడ్మాస్టర్ వరదరాజులు తెలిపారు. అనంతరం నేడు నిర్వహించే మెగా పేరెంట్స్ మీటింగ్ కు ఆహ్వానంగా మన ప్రియతమ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజును మరియు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని కలసి ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు, ప్రధానోపాధ్యాయుడు వరదరాజులు ఉపాధ్యాయ బృందం మడకశిర కు వెళ్లి అగలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే మెగా పేరెంట్స్ మీటింగ్ కు రావాలని ఆహ్వానించడం జరిగిందన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి నూతన కాలనీలో శుక్ర వారం సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది. ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం, సాగించాలని, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, పరిసరాలు,వ్యక్తి గత శుభ్రత, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, డ్రైడే ఫ్రైడే పాటించి జ్వరాల బారిన పడకుండ ఉండాలని అవగాహన కల్పించి, దోమ పుట్ట కూడదు, కుట్ట కూడదు, చిన్నదోమ పెను ప్రమాదమని దోమకాటు పెను ప్రమాదమని, తెలిపారు. మలేరియా, డెంగ్యూను దూరంగా ఉండాలని కాచి చల్లార్చిన నీరు తాగాలని, మంచి అలవాట్లు ఆరోగ్య కరమైన ఆహారంతో క్యాన్సర్ మహమ్మారిని ఎదుర్కొనవచ్చునని, క్రమం తప్పని వైద్య పరీక్షలు, ధూమపానం , మత్తు పానీయాలకు దూరముగా ఉండి మానసికంగా, శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరడమైనదిఈ కార్యక్రమంలో నగేష్, రమణయ్య, ,ఆరోగ్య కార్యకర్త అనురాధ, ఆశా కార్యకర్తలు గులాబ్ జాన్ లక్షిదేవి పాల్గొన్నారు.

# బి.ఆర్ అంబేద్కర్ జీవితం దేశ ప్రజలకు ఆదర్శప్రాయం

### - అంబేద్కర్ విగ్రహానికి నివాళులు




కదిరి, మేజర్ న్యూస్ : సమాజంలో అస మానతల నిర్మూలన కోసం కుల వివక్షత , అంటరానితన ప్రక్షాళన కోసం, పేద బడుగు బలహీనర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు డాక్టర్ బిఆర్ అంబేద్కర్.సంవత్సరం పాటు ప్రపంచ దేశాలు తిరిగి అక్కడి మన భారత దేశానికి ఒక పటిష్టమైన రాజ్యాంగాన్ని రచించి అందరికీ ప్రపంచంలోనే సుస్థిరమైన పరిపాలన వ్యవస్థను అందించిన గొప్ప దార్శనికుడు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కదిరి జనసేన పార్టీ ఇంచార్జ్ భైరవ ప్రసాద్, జనసేన పార్టీ నాయకులు, బ్లూ మూన్ విద్యాసంస్థల చైర్మన్ మంచి శివశంకర్ అన్నారు. పట్టణంలో ఉన్న స్వర్గీయ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జనసేన పార్టీ అధినేత,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంబేద్కర్ ను స్ఫూర్తితోనే కులాలను కలిపే ఆలోచన విధానం తో మతాల మధ్య సామరస్య తో కోసం కృషి చేస్తున్నారని , మన భారతదేశంలో ఒక పేపర్ బాయ్ గా అబ్దుల్ కలామ్ ప్రారంభించి దేశానికి రాష్ట్రపతి అయ్యారన్నారు. టీ అమ్ముకునే వ్యక్తి నరేంద్ర మోడీ దేశానికి ప్రధానమంత్రి అయ్యారు అంటే అది అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే అందుకు మూలం అని అన్నారు. ఇటువంటి మహనీయులను నేటి యువత ఆదర్శంగా తీసుకొని రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసు కుంటూ అంబేద్కర్ గారి ఆశయ స్ఫూర్తి సాధన కోసం కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కాయల చలపతి,పట్టణ ఉపాధ్యక్షులు లక్ష్మణ కుటాల,రాజారాం, చిన్నపరెడ్డి, అరవింద్, కార్తిక్, కృష్ణ కాంత్, రమణ , లక్ష్మన్న, కేశవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని అనాథ చిన్నారి పావనిని ఆదరించండి

### - ఎమ్మెల్యే పల్లె సింధురరెడ్డిని కోరిన అవ్వ రామక్క



పుట్టపర్తి మేజర్ న్యూస్ : మండలం కొట్లపల్లి పంచాయితీతల్లి తండ్రి లేని దిక్కులేని అభాగ్యురాలిగా ఉన్న చిన్నారి పావని(5) ని ఆదరించాలని కొట్లపల్లికి చెందిన చిన్నారి అవ్వ రామక్క పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి విన్నవించారు. పుట్టపర్తి మండలంలోని కోట్లపల్లి పంచాయతీలో జరిగిన రెవిన్యూ సదస్సుకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి తల్లి తండ్రి లేని ఓ చిన్నారితో ఉన్న వృద్ధురాలు కంట పడింది. ఆ వృద్ధురాలను ఎమ్మెల్యే దగ్గరికి పిలిపించుకొని వారిని ఆప్యాయంగా పలకరించారు. చిన్నారి అవ్వ రామక్కా తో జరిగిన విషాద గాథను అడిగి తెలుసుకున్నారు. కొట్ల పల్లికి చెందిన పావని తల్లి సునీత ను తండ్రి శంకర్ మూడు మాసాల క్రితం అత్యంత దారుణంగా కొట్టి చంపేశారని చిన్నారి అవ్వ వృద్ధురాలు రామక్క ఎమ్మెల్యే పల్లె సిందూర , ఆర్డీఓ సువర్ణ, తహశీల్దార్ అనుపమ దృష్టికి తీసుకువచ్చారు. ఈ పాప తండ్రి శంకర ప్రస్తుతం జైల్లో ఉన్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై చలించిపోయిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ చిన్నారి పావనిని దగ్గరికి తీసుకొని కన్నీళ్లు కార్చారు. అక్కడే రోదిస్తున్న చిన్నారి అవ్వ రామక్క ను ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ పాపకు దిక్కు ఎవరూ లేరని నా వయసు కూడా పైబడిందని ఇంకా ఎవరు చూసుకుంటారని ఆ వృద్ధురాలు కన్నీళ్ల పర్వతమయ్యారు. ఆ చిన్నారి పావనీకి తప్పకుండా ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా న్యాయం జరిగేలా చూస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే తో పాటు ఆర్డీవో తాహసిల్దార్ రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు..




నంబుల పూలకుంట, మేజర్ న్యూస్: రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సదస్సు లను ఏర్పాటు చేసిందని ఇంచార్జ్ తాసిల్దార్ దేవేంద్ర నాయక్ అన్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని గౌకనపల్లి గ్రామం నందు ఇన్చార్జ్ తహసీల్దార్ దేవేంద్ర నాయక్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. సదస్సులో రైతులకు సంబంధించిన భూ సమస్యలు రెవెన్యూ సమస్యలపై వివరించడం జరిగింది. అనంతరం తమ సమస్య లపై రైతులు వినతి పత్రాలు అధికారులకు అందజేశారు. సమావేశంలో మండల సర్వే లతోపాటు ఆర్ఐ , వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు.

## వెంగళమ్మ చెరువు చేపల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక



పుట్టపర్తి మేజర్ న్యూస్: పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు చేపల సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది. శుక్రవారం మత్స శాఖ కదిరి ఇన్స్పెక్టర్ శంకరయ్య ఆధ్వర్యంలో వెంగళమ్మ చెరువు గ్రామంలో ఎన్నికలు జరిగాయి. గ్రామంలోని రెండు వర్గాలు చేపల చెరువు అధ్యక్ష పదవి కోసం తీవ్రంగా పోటీపడ్డాయి. . దీంతో చేపల చెరువు సంఘం అధ్యక్షుడిగా చింతకాయల కేశప్ప, ఉపాధ్యక్షుడుగా వెంకట రాముడు లు ఎన్నికయ్యారు. సంఘంలో మొత్తం తొమ్మిది మందిని డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నేటి నుంచి ఐదు సంవత్సరాల పాటు చేపల సంఘం కార్యవర్గం అధికారంలో ఉంటుందని ఎన్నికల అధికారి శంకరయ్య పేర్కొన్నారు.

## అంబేద్కర్ జీవితం దేశ ప్రజలకు ఆదర్శప్రాయం



పరిగి మేజర్ న్యూస్: మండల పరిధిలోని వైఎస్ఆర్ సర్కిల్లో భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దిలేటి రామాంజినప్ప ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.జోహార్ అంబేద్కర్ అంటూ పెద్దఎత్తున నినదించారు. దేశానికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. మద్దిలేటి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడిచి, వారి ఆశయ సాధనకు క షి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులు అర్పించిన వారమవుతామని అన్నారు. ఈకార్ర్యమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



తలుపుల, మేజర్ న్యూస్ :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాజీ వార్డ్ మెంబర్ స్పందిటి కుళ్లాయప్ప ఆధ్వర్యంలో పలువురు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంతో ముందు చూపుతో ఎస్సీ, ఎస్టీ అభివృద్ధి కొరకై రిజర్వేషన్లు కల్పించడం కారణంగా బడుగు బలహీన వర్గాలు నేడు సంక్షేమ ఫలాలు పొందుతున్నారని కొనియాడారు. ఎస్సీ ఎస్టీలు అంబేద్కర్ స్ఫూర్తిగా తీసుకొని రిజర్వేషన్ ఫలాలు ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మందాది గంగరాజు, చేకిచర్ల ఇమాములు, మందాది వెంకటపతి, పందిటి శ్రీనివాసులు, పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణపై దృష్టి సారించండి

## - జిల్లా ఎస్పీ పి.జగదీష్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకాపాల కట్టడిలపై దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. వీటిపై ప్రతీరోజు నిఘా వేసి అడ్డుకట్ట వేయాలని జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ నుండి జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్లకు కార్యాచరణ ప్రణాళికలు పంపారు. ఈ ప్రణాళిక ప్రకారం ఆయా పోలీసులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా... ప్రజలకు, విద్యార్థులకు సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వలన జరిగే అనార్థాలు, గుడ్ , బ్యాడ్ టచ్, రోడ్డు ప్రమాదాలు మరియు నియంత్రణలపై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా... "గుడ్ టచ్" మరియు "బ్యాడ్ టచ్" మధ్య తేడా తెలియజేయడం, అనుమానాస్పద వ్యక్తులు, వారి వ్యవహారశైలిని గుర్తించడం మరియు స్వీయ రక్షణ, బాల్య వివాహాలు, తెలియని వయసులో ప్రేమ, ఆకర్షణ, సోషల్ మీడియాలో పరిచయాలు, ఆన్లైన్ వేధింపులు, ప్రేమ పేరుతో వలవేసి చేసే ఆర్థిక, శారీరక, మానసికంగా ఇబ్బందులు, మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, వరకట్నం మరియు చట్టాలపై కూడా విద్యార్థినుల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ను దుర్వినియోగం చేస్తూ సైబర్ నేరాలు ముఖ్యంగా ప్రజల అత్యాశ, భయాందోనలను ఆసరాగా చేసుకొని ఫేక్ ప్రొఫైల్ ఫ్రాడ్స్, ఆన్లైన్ గేమ్స్, కేవైసీ, ఫేక్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, అపరిచితుల నుంచి ఎస్ఎంఎస్, ఈ-మెయిల్, వాట్సప్‌ల ద్వారా వచ్చే ఫేక్ లింక్స్, ఫేక్ లోన్ యాప్స్, బ్యాంకు, సిబిఐ, పోలీస్, ఈడి, కస్టమ్, ఏసీబీ మరియు ఇతర శాఖల అధికారుల్లా వాయిస్/వీడియో కాల్ చేసి ముందుగానే సేకరించిన మీ వివరాలన్నీ చెప్పి భయపెట్టి చేసే మోసాలు, చీటీ పాటలు, జాబ్ ఫ్రాడ్స్ ఇతర నేరాలు గురించి వివరించాలన్నారు. ట్రాఫిక్ రూల్స్ గురించి, రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రయాణాల్లో పాటించాల్సిన మెళకువులు, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు పోగోట్టుకోవడం కుటుంబాలపై పడే ప్రభావాలు, మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్నారని, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులకు తెలియా చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు అందరు తప్పక పాటిస్తే ప్రమాదాలను అరికట్టవచ్చని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక అనర్థాలు గురించి, కేసుల్లో పట్టుబడి పోలీసు రికార్డ్స్ లో పేరు నమోదయ్యితే భవిష్యత్తుతో తలెత్తే సమస్యలు, విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు బానిసలైతే జీవితాలు ఎలా నాశనమవుతాయో, మాదక ద్రవ్యలకు దూరంగా ఉండే విధంగా మరియు ఎప్పుడు మంచి వాతావారణంలో ఉంటూ ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవాటు చేసుకోని ఉజ్జ్వల భవిష్యత్ వైపు నడిచేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# చెన్నేకొత్తపల్లి మండలాన్ని భూ అక్రమాలకు కేంద్రంగా మార్చారు

- గత వైసిపి ప్రభుత్వంలో ఇష్టానుసారంగా భూ ఆక్రమణలు జరిగాయి - రెవెన్యూ సదస్సుల సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- చిన్న చిన్న సమస్యలు గ్రామాల్లోనే పరిష్కరించుకోవాలి - గ్రామాల్లో పరిష్కారం కాకపోతేనే అధికారుల వద్ద వరకు రండి
- ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన - వీఆర్వో మహేశ్వర్ రెడ్డి పై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటాం... ఆర్డీఓ మహేష్



**చెన్నేకొత్తపల్లి:( మేజర్ న్యూస్)** మండలాన్ని భూ అక్రమాలకు కేంద్రంగా మార్చారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేష్ తో పాటు తహసిల్దార్ సురేష్ కుమార్,ఇతర అధికారులు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అధికారులు నాయకులతో కలసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే సునీత ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అర్జీలు స్వీకరించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆ రెవెన్యూ పరిధిలోని ఆరు గ్రామాల నుంచి ప్రజలు తరలివచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు. ప్రధానంగా రస్తావివాదాలు, పాస్ పుస్తకాలు, అన్నదమ్ముల మధ్య భూతగాదాలు, ఆన్ లైన్ లో రికార్డులు మార్చడం వంటి ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి. ఇందులో భూకబ్జాల సమస్యలు కూడా రావడంతో వాటిపై వెంటనే విచారణ చేయాలని ఆర్డీఓ మహేష్ ఆదేశించారు. అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన వారితో పరిటాల సునీత నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెన్నేకొత్తపల్లి మండలంలో గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఎక్కువగా భూ అక్రమాలు జరిగాయన్నారు. ఒకరికి తెలియకుండా ఇంకొకరికి భూములు విక్రయించడం, అలాగే ఆన్ లైన్ లో రికార్డులు మార్చడం వంటివి ఎక్కువగా చేశారన్నారు. ఇందులో విఆర్ఓ మహేశ్వర్ రెడ్డి పాత్ర ఎక్కువగా ఉందని గతంలోనే చెప్పామన్నారు. ఆయనపై ఖచ్చితంగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. తాము అధికారులకు వ్యతిరేకం కాదని, ఇలా తప్పులు చేసిన వారిపై చర్యలు తీసుకోకపోతే... ప్రజల్లోకి వేరే సందేశం వెళ్తుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. మరోవైపు గ్రామాల్లో చిన్న చిన్న సమస్యలను అక్కడే పరిష్కరించుకోవాలన్నారు. రస్తా వివాదాల్లో ఒక రైతు తన భూమి కోల్పోవాల్సి వస్తుందని.. అలాంటి సమయంలో రైతు పెద్ద మనసు చేసుకుంటే వివాదం పరిష్కారమవుతుందన్నారు. అలాగే అన్నదమ్ముల మధ్య సమస్యలను కూడా స్థానికంగానే సామరస్య పూర్వక వాతావరణంలో చర్చించుకుని పరిష్కరించుకోవచ్చన్నారు. కానీ నేరుగా అధికారుల వద్దకు వచ్చి ఫిర్యాదు చేయడం లేదా ఆర్డిఓ కోర్టులో వేయడం వల్ల పరిష్కారం ఆలస్యమయ్యే అవకాశం ఉందన్నారు. దీని వలన ఇరువురు నష్టపోయే అవకాశం ఉంటుందన్నారు. అందుకే చిన్న చిన్న సమస్యలను పెద్దవి చేసుకోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు. ప్రస్తుతం రెవెన్యూ సదస్సులో వచ్చిన ప్రతి ఫిర్యాదు మీద అధికారులు సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు ఆర్డీఓ మహేష్ మాట్లాడుతూ విఆర్ఓ మహేశ్వర్ రెడ్డి పై ఇప్పటికే పెద్ద ఎత్తున ఫిర్యాదులు వచ్చాయని, తహసిల్దార్ తో విచారణ కూడా చేయించామని, రిపోర్ట్ కలెక్టర్ కు పంపమన్నారు. కచ్చితంగా ఆయనపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు ఎల్ నారాయణ చౌదరి, తెదేపా మండల కన్వీనర్ ముత్యాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ అమరేంద్ర, గంగన అమరేంద్ర రెడ్డి, ఉత్తర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్దాం

## - ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

బుక్కరాయ సముద్రం మేజర్ న్యూస్ :డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పూలమాల వేసి, నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ దేశ రాజ్యాంగ నిర్మాత,స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడుతూ, ప్రజలు కోరిన పాలనను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలియజేశారు. మహిళలు రాజకీయంగాను ఉద్యోగస్తులుగాను సామాజికంగా గాను పురుషులతోపాటు సరి సమానంగా భారతదేశం లో స్థిరపడినారు అంటే కేవలం అంబేద్కర్ కృషివలన, దలితులు సగర్వంగా తలెత్తుకొని జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారు అనే అంశాన్ని.. ప్రతి ఒక్క మహిళ గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అంబేద్కర్ ని ఉద్దేశించి ఇలా కొనియాడుతూ ఆయనను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ దాసరి సునీత, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పసుపులశ్రీరామ్ రెడ్డి,ఆకుల ఆంజనేయులు, దండు శ్రీను, ఆకుల విజయకుమార్ (బాబు ),మండల కన్వీనర్ అశోక్, ఓబుళపతి, కేశన్న, చిత్తంబరి, బాబా పకృద్దీన్, మాజీ ఎంపీటీసీ నారాయణ స్వామి,చిన్నా అంజి,నాయకులు, కార్యకర్తలు, దళిత గిరిజన ప్రజా సంఘాల నాయకులు కలిసి పాల్గొన్నారు.



# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి..

## - విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలోని అంబెద్కర్ సర్కిల్ వద్ద శుక్రవారం అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు తెదేపా నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల కలిసి తొలుతగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు, వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగానికి ప్రాణం పోసిన మహా మేధావి అంబేద్కర్ అన్నారు. దేశంలో అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం పరితపించిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. అటువంటి మహా వ్యక్తి దేశానికి చేసిన సేవలు దేశ ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా దేశ యువత ఆ మహనీయుని అడుగుజాడల్లో నడిచి బావి భవిష్యత్తు తరాల పిల్లలకు ఆ మహనీయుని ఆశయాలను వివరించాలన్నారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచం గర్వించదగ్గ మేధావి డా.బి.ఆర్.అంబేద్కర్

**ధర్మవరం మేజర్ న్యూస్:** అంబేద్కర్ గారి 68 వ వర్ధంతి సందర్భంగా ధర్మవరం బిజెపి నాయకులు పట్టణం లోని కళాజ్యోతి సర్కిల్ లో గల అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ కార్యాలయ ఇంచార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ...నిరుపేద దళిత కుటుంబం లో పుట్టిన అంబేద్కర్ ఎన్నో అటుపోట్లు ఎదుర్కొని ఉన్నత స్థాయి విద్యను అభ్యసిం చారుఅని అన్నారు.అంబేద్కర్ నిజమైన జాతీయవాది,నిజమైన దేశభక్తుడు అని అన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘ సంస్కర్త, ప్రముఖ న్యాయవాది,ఆర్థికవేత్త,అంటరానితనం,కుల నిర్మూలన, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం,కుల వివక్ష లేని భారతం కోసం ఎంతో కృషి చేసినా వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ గారి ఆలోచన తో కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం, ధర్మవరం లో మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ పనిచేస్తూ అయన ఆశయ సాధన కోసం కృషి చేస్తున్నారు అని అన్నారు...ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి సాకే.ఓబిలేసు,జిల్లా ఉపాధ్యక్షులు జింకా.చంద్రశేఖర్,



గొట్లూరు.చంద్ర,గుండా. పుల్లయ్య, శంకర చంద్రశేఖర్, నాగభూషణ, కొండమీద రాయుడు, గరుగు మల్లికార్జున, చింతా మంజునాథ్,పల్లా.నవీన్, మహాలక్ష్మి,రాధమ్మ, శారద మ్మ, మంజుల,చంద్రమౌళి,మహేష్, కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతికి ఆర్థిక సాయం

**-తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు...**



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం నసనకోట పంచాయతీ కొత్త గిరి గ్రామంలో టిడిపి కుటుంబ సభ్యులైన గొల్ల రాములమ్మ అనారోగ్యం తో మరణించారు. ఈ విషయం తెలుసుకొని శుక్రవారం ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు మృతుని కుటుంబానికి మండల టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతుని కుటుంబానికి టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నసనకోట ఎంపీటీసీ శ్రీనివాసులు, ఎస్సీ సెల్ మండల మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి ,స్థానిక నాయకులు చెరుకూరి రవి, కొడిదల సుబ్బారావు ,గంగాధర తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**- కెనరా బ్యాంక్ మేనేజర్ రామాంజనేయులు...**



**రామగిరి మేజర్ న్యూస్:** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగిరి కెనరా బ్యాంక్ మేనేజర్ రామాంజనేయులు సూచించారు. శుక్రవారం రామగిరి కెనరా బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మండలంలోని నసనకోట ,ముత్యాలంపల్లి లో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత , బ్యాంకు లో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి ,పథకాల గురించి ,రుణాల గురించి ,ప్రధానమంత్రి ప్రవేశ పెట్టినటువంటి ఇన్సూరెన్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి యువజన పథకం , లోన్స్ గురించి డిజిటల్ లావాదేవుల గురించి సైబర్ నేరాల గురించి వివరించారు. రామగిరి కెనరా బ్యాంక్ బృందంయమ్ వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వారు మాటల ద్వారా ,పాటల ద్వారా, మ్యాజిక్ షో ద్వారా, గ్రామ ప్రజలకు చాలా చక్కగా బ్యాంకు ప్రాముఖ్యత పథకాలను గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సిద్ధారెడ్డి, ఎస్ హెచ్ బి వంశీ, యమ్ వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం రవి (మెజీషియన్) వెంకటేష్ ( దప్పు) తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పిఎస్, ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 68వ వర్ధంతి

**కూడేరు, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి, ముద్దలాపురం పెద్దన్న, ఎం ఆర్ పి ఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వతంత్ర కుమారి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆయన చూపిన మార్గం నేటి తరాల



వారికి మార్గదర్శకమని, ప్రపంచ జ్ఞానాన్ని అవపోషణ పట్టి రాబోయే తరాలవారికి అత్యున్నతమైన రాజ్యాంగాన్ని రచించి ఇచ్చిన మహా మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నది ఆయన రచించిన భారత రాజ్యాంగాన్ని ఈరోజు మనకు అన్ని హక్కులు తెలుసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు జానకి రామయ్య, నగర అధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి శ్రీనివాసులు, చిన్నాయుడు, శివప్ప, వరాలమ్మ, వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## జయపురములో వేగవంతంగా సిసి రోడ్డు పనులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల చోళ సముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని జయపురం గ్రామం నందు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులకేశవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాలతో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పిలుపుమేరకు గ్రామము నందు సిసి రోడ్డు పనులు వేగవంతముగా జరుగుతున్నాయని, చోళ సముద్రం గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డే రమాదేవి, వడ్డే రాజు తెలియజేశారు, శుక్రవారం సిసి రోడ్డు పనులు కు,భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తన జీవితం మొత్తం అంటరానితనాన్ని ఎదిరించిన యోధుడు ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు భారతరాజ్యాంగ రూపకర్త భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ స్ఫూర్తి ప్రదాతకు ఘననివాళులు అర్పిస్తూ గోరంట్ల మండల కేంద్రంలోని గోరంట్ల పట్టణంలో భారతదేశ రాజ్యాంగ నిర్మాత భారతరత్న



ప్రపంచ మేధావి భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అణగారిన వర్గాల అభివృద్ధి ప్రదాత డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా గోరంట్ల మండల వైయస్ ఆర్ సీపీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి స్ఫూర్తి మార్గదర్శకం కావాలని జోహార్ జోహార్ అంటూ నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వీరనారా యణరెడ్డి, పట్టణ కన్వీనర్ మేదర శంకర, జడ్పిటిసి పాలే జయరామ్ నాయక్, ఎంపీటీసీ సోమశేఖర్, వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ నాయకులు ఓబుల్ కుమార్, వెంకటేష్, వానవోల్ నారాయణ, కమ్మవారి పల్లి లక్ష్మీనారాయణ, చలపతి, చంటి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళులు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని స్థానిక కె హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం, విభాగాధిపతి, డా బి.గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ఇంచార్జి– ప్రిన్సిపాల్ డా ఎస్ చిట్టెమ్మ, అధ్యక్షత వహించారు. అనంతరం చిట్టెమ్మ, షమీవుల్ల వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు డా బిఆర్ అంబేద్కర్ నుండి ప్రపంచంలో ఎవరికి హాని తలపెట్టలేదని, భారతదేశ ప్రజలు విద్యా, సామాజిక, అర్థిక, రాజకీయంగా అభివృద్ధి చెందడానికి అహర్నిశలు కృషి చేశారని,తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. ఎం భువనేశ్వరి, ఎ కిరణ్ కుమార్, ఎస్.పావని, పుష్పవతి, సరస్వతి, మీనా, బి ఆనంద్, హైమావతి తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో శుక్రవారం జరిగిన ద్విచక్రవాహనాన్ని ఓ ట్రాక్టర్ డీకొన్న ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగాగాయపడ్డారు. ఈ ప్రమాదంలో చిన్నబంధు సాహెబ్కు తీవ్రగాయాలయ్యాయి.టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు...తాడిమర్రి మండలం నాయనపల్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్, చిన్నబంధుసాహెబ్లు ద్విచక్ర వాహనంలో స్వగ్రామం నుంచి ధర్మవరంకు వస్తున్నారు. అదేవిధంగా కదిరిగేటు వైపు నుంచి ట్రాక్టర్ బత్తలపల్లివైపుకు వెళ్తుంది. మార్గమద్యలో మార్కెట్యార్డ్ సమీపంలోని చౌడేశ్వరిదేవాంగ కల్యాణ మండపం వద్ద టూటర్న్ తీసుకుంటున్న ద్విచక్రవాహనాన్నిడీకొట్టాడు.



ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడటంతో స్థానికులు వెంటనే. వారిని ప్రభుత్వాస్పత్రికితరలించారు.ఇందులో చిన్నబంధు సాహెబ్పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అనం తపురం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదుచేసుకుని విచారణ చేపట్టారు.

## జీవానంద పాఠశాలకు ఎట్ టెక్ ఎక్స్‌ట్రైల్ బ్లేజర్ అవార్డు

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని జీవానంద పాఠశాల కు 2024 25 సంవత్సరానికి గాను ఎట్ టెక్ ట్రైల్ బ్లేజర్ అవార్డు దక్కింది. ఈ అవార్డును స్థానిక పాఠశాల డైరెక్టర్స్ సంజీవరెడ్డి కొలసాని శ్రీకాంత్ లు శుక్రవారం హైదరాబాదులోని హైటెక్ ఎక్స నిర్వహించిన సమావేశంలో




అందుకున్నారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి కొలసాని శ్రీకాంత్ లు మాట్లాడుతూ పాఠశాలలో అన్ని విభాగాల్లో ప్రత్యేక గుర్తింపు రావడానికి ప్రధాన కారణం విద్యా విధానంలో తీసుకున్న నూతన వరవడేనన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఎన్నోవేల పాఠశాలలో టాప్ 25 స్టేట్ బోర్డ్ పాఠశాలలో మా సంస్థను గుర్తించి అవార్డు ప్రకటించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఇన్స్పిరేషన్ లీడర్షిప్ లో ఎక్సెన్స్ మరియు లైఫ్ స్కిల్ ఎడ్యుకేషన్ అవార్డు పొందినందుకు ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. పాఠశాల లో క్రమశిక్షణ గల విద్యను బోధించడానికి కృషిచేసిన ప్రిన్సిపల్ దాదా ఖలందర్, డైరెక్టర్స్ రాధాకృష్ణ, నాగేశ్వర్ రెడ్డిలకు వారు కృతజ్ఞతలు తెలిపారు

# అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎంఈఎఫ్ నాయకులు

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి పురస్కరించుకొని శుక్రవారం బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఎం ఇ ఎఫ్ నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా సామాజిక సమానత్వం కోసం, అనగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కు ల కోసం పోరాటానికి రిజర్వేషన్లు రాజ్యాంగంలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు. రిజర్వేషన్ ఫలాలు ద్వారా ఎస్సీ ఎస్టీలు అభివృద్ధి చెందాలని ఆయన ఆశయంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవ స్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎస్సీలలో ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేయడం జరిగిందని ఆయన పోరాటం కారణంగానే ఏబిసిడి వర్గీకరణ కు నేడు రాష్ట్రాల ప్రభుత్వాలు ముందుకు వస్తున్నాయని వివరించారు. కార్యక్రమంలో నాయకులు విశ్వనాథ్ నాగరాజు నరసింహులు శ్రీనాథ్ అంజి గంగాద్రి వెంకటరమణ మనోహర, నాగరాజు, సూరి రాజు, శ్రీనివాసులు, కృష్ణ, నారాయణ, మహేశ్వరి, గంగాదేవి, జనార్ధన్, బాలకృష్ణ, చిన్ని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# కిరికెర అయ్యప్ప స్వామి ఆలయంలో అన్నదానం

**హిందూపురం మేజర్ న్యూస్:** రూరల్ మండలం కిరికెర గ్రామపంచాయతీ వినాయక నగర్ లోవెలిసిన అయ్యప్ప స్వామి దేవాలయానికి ఎంతోచారిత్రక చరిత్ర గలదు. హిందూపురం డివిజన్లోనే మొట్టమొదటి అయ్యప్పస్వామి దేవాలయంగా గుర్తింపు పొందింది.ప్రతి ఏడాది కార్తీక మాసం లో మాల ధారణ గావించిన భక్తాదులు ఎంతో భక్తిశ్రద్ధలతోఆలయంలోపూజలు గావిస్తుంటారు, స్వర్గీయ పిల్లే గురుస్వామి శిష్య బృందం ఆధ్వర్యంలోదాతల సహకారంతో గత మూడు సంవత్సరాలుగా నవంబర్ 1వ తేదీ నుండి జనవరి5 తేదీ వరకు దేవాలయం లో మధ్యాహ్నం మాల ధారణ అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం.రాత్రి వేళలోఅల్పాహార కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది కూడా దాతల సహకారంతో మాల ధారణ అయ్యప్ప స్వామి భక్తులకు అన్నదానం, అల్పాహార కార్యక్రమం నిర్వహిస్తున్నారు, కిరికెర, అప్పుల కుంట,కొటి పి, కించనపల్లి తదితర గ్రామాల మాల ధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమం ఎంతగానో ఉపయోగకరంగా ఉంది,డిసెంబర్ 26న ఆలయంలో 49వ మండల పూజ మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు సదయ్యప్పన్, వై ఎన్ మూర్తి తెలిపారు, కేరళ శబరిమలై ఆచార బద్ధంగా మండల పూజ మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా కన్య స్వాములు, ఇతర స్వాములు హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు,.



# సమ సమాజ స్థాపనే డా.బి.ఆర్.అంబేద్కర్ లక్ష్యం

**- ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: భారతదేశంలో కులాల మతాల మధ్య అసమానతలు లేని సమ సమాజం స్థాపించాలనేదే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లక్ష్యమని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ఆదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నగరంలోని జడ్పీ కార్యాలయం సమీపంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎం ఈ ఎఫ్ సభ్యులు దీపాలతో ఘనంగా అర్పించారు. ఈ సందర్భంగా ఎం ఈ ఎఫ్ నేత బండారు శంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దళితులకు, గిరిజనులకు, బలహీనవర్గాలకు, మహిళలకు, కార్మికులకు అనేక హక్కులు కల్పించారని అన్నారు. భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామిక దేశంగా రూపుదిద్దుకోవడానికి, సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా అవతరించడానికి అంబేద్కర్ కృషియే కారణమని అన్నారు. రిజర్వు బ్యాంకు విధానాన్ని రూపొందించి దేశానికి ఎనలేని ఆర్థిక సేవలు అందించారని అన్నారు. అంబేద్కర్ మేథస్సును ప్రపంచ దేశాలే ఒప్పుకుంటున్నాయని, ఆయన విగ్రహాలను అమెరికా లాంటి అగ్రరాజ్యంలో కూడా అధికారికంగా నెలకొల్పారని అన్నారు. ఈకార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు హనుమంత రావు, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్, నాయకులు జిల్లా నాయకుడు నాగభూషణ, ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ మంజు, ఎం ఈ ఎఫ్ జిల్లా కోశాధికారి దేవర పుల్లన్న, జిల్లా ఉపాధ్యక్షులు గంగన్న, బండారు నాగేంద్ర, నగర అధ్యక్షులు మీసాల నాగభూషణ, బిఎస్ఎన్ఎల్ రాజా రమేష్, డిటిఎఫ్ ఓబులేసు, ఎస్బిఐ నాగరాజు, బుడగజంగాల నేత అంజి, ఎస్కేయూ నేతలు సాకే గోవిందు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.




## ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

అగళి మేజర్ న్యూస్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని జెడ్పిటిసి ఉమేష్, సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, ఎంపీటీసీ తనయుడు నాగోజప్ప, మరియు మండలంలోని దళిత నాయకులు డీలర్ కాంతరాజు, భూతరాజు, భోజరాజు, నిజ లింగప్ప తదితరులు బస్టాండ్ లోని బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారతదేశం ఉన్నంతవరకు భారతీయులు సాంఘిక ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అన్ని వర్గాల ప్రజల హక్కుల భద్రతకు కృషి చేస్తూ అణు గారిన బడుగు, బలహీన వర్గాల వారికి ముఖ్యంగా స్త్రీలకు సమున్నత స్థానం కల్పించడానికి జీవిత కాలం కృషిచేసి వారి గుండెల్లో దీన జన బాంధవుడు అని పేర్కొన్నారు. కనుక అంబేద్కర్ ఆశయాలను మనం ముందుకు తీసుకో పోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని జెడ్పిటిసి ఉమేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప ఎంపీటీసీ తనయుడు నాగోజప్ప, డీలర్ కాంతరాజు, జయన్న, చిగనాగప్ప, శశి, నాగరాజు, భోజరాజు, నిజ లింగప్ప తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనల ఉల్లంఘనలపై పోలీసుల చర్యలు

**- గడచిన 24 గంటల్లో ఉల్లంఘనలపై 901 ఎం.వి కేసుల నమోదు**

**- ఓపెన్ డ్రింకింగ్ పై 60 కేసులు**

**- డ్రంకన్ డ్రైవ్ కింద 22 కేసుల నమోదు చేసిన పోలీసులు**

**- జిల్లా ఎస్పీ పి.జగదీష్**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు రోడ్డు భద్రతా నిబంధన ఉల్లంఘనలపై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు చేపట్టారు. విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా...ఆటోలు, ద్విచక్ర వాహనాలు, కార్లు... ఇలా ప్రతీ వాహనాన్ని చెక్ చేశారు. గడచిన 24 గంటల్లో ఉల్లంఘనలపై 901 ఎం.వి కేసుల నమోదు చేసి రూ. 2,31,150/- ఫైన్లు వేశారు. ఓపెన్ డ్రింకింగ్ కేసులు 60, డ్రంకన్ డ్రైవ్ కేసులు 22 ... ఏటిఎంల భద్రతలో భాగంగా 173 ఏటిఎం సెంటర్స్ ను తనిఖీ చేశారు. అదేవిధంగా రాయదుర్గం, శింగనమల పోలీసులు 13 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రూ. 27,930/- నగదు స్వాధీనం చేసుకున్నారు. జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంటే వెంటనే డయల్ - 100/112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

# ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీల అమలుకు కూటమి ప్రభుత్వం ముందడుగు

**-దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు**



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీల సంక్షేమం, అభివృద్ధికి ముందడగు వేస్తోందని దళిత సైన్యం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏపీ ముత్యాలు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా డ్వాక్రా సంఘాల్లో ఉన్న ఎస్సీ మహిళలకు రూ.50వేలు సబ్సిడితో రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షల వరకు ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు దాదాపు 1000 మందికి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతుందని, త్వరలోనే లబ్ధిదారులకు సబ్సిడి రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని ఏపీ ముత్యాలు తెలిపారు. రుణాలు మంజూరు చేస్తే ఎస్సీ లబ్దిదారులు సొంతంగా స్వయం ఉపాధి పొందడానికి ఉత్పత్తిని యూనిట్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధికి చెందడానికి వీలుంటుందన్నారు. వీటి తర్వాత ఎస్సీ కార్పొరేషన్ ద్వారా పూర్తి స్థాయిలో విరివిగా ఎస్సీ నిరుద్యోగ యువతి,యువకులకు సబ్సిడి రుణాలు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్లను నిర్వీర్యం చేసి....ఒక్కరికి సబ్సిడి స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేసిన పాపన పోలేదన్నారు. కూటమి ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీలకు మంచి రోజులు వస్తున్నాయని ఏపీ ముత్యాలు తెలిపారు.

# ఎన్నారై దాతృత్వం..

**- శ్రీరామ, శ్రీకృష్ణ, నాగుల కట్ట దేవాలయాలకు నవీకరణ**

**- 4 లక్షల రూపాయలతో దేవాలయాలకు నూతన జీవితం: ఎన్నారై కృషి**

**- దేవాలయాలకు కొత్త రూపుఎన్నారై దాతృత్వం**

బత్తలపల్లి మేజర్ న్యూస్: మండల పరిధిలోని కోడేకండ్ల లోని ప్రసిద్ధమైన శ్రీరామ ,శ్రీకృష్ణ ,నాగుల కట్ట దేవాలయాలు తాజాగా ఎన్నారై దాతృత్వంతో నవీకరణ చేయబడ్డాయి. కోడే కండ్ల గ్రామానికి చెందిన చిందులూరి బాబు ప్రసాద్ 40 సంవత్సరాల క్రితం ఇండో అమెరికాలో స్థిరపడ్డాడు. పుట్టిన ఊరిని విస్మరించకుండా గ్రామంలో పురాతన దేవాలయ మరమ్మత్తుకు ఎన్నారై బాబు 4 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చారు. పాతబడిన పురాతన దేవాలయాన్ని మరమ్మత్తులు చేయించాడు. ఈ దేవాలయం 100 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయం అని గొప్ప మహిమ కలిగినదని అని గ్రామస్తులు తెలిపారు.



## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లోని మార్పురివారిపల్లి లో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య , ప్రజలు, ప్రధానోపాధ్యా యులు సిద్ధారెడ్డి, ఉపాధ్యా యులు, భావి భారత పౌరులు పిల్లలు, మొదలగువారు అందరూ కలిసి డాక్టర్ బాబాసాహెబ్ అంబే ద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా వర్ధంతి నివాళులు అర్పిం చారు. అంబేద్కర్ ఆశయాలును కొనసాగించాలని, జై భీమ్, జై జై భీమ్ నినాదాలతో నివా ళులు అర్పించారు. చెరుకూరి గంగులయ్య మాట్లాడుతూ భారతదేశ సస్యశ్యా మలంగా, అన్ని రంగాలలో బాగాఉంది అంటే అందులకు భారత రాజ్యాంగమే కారణమని,బిసి,లు ఎస్టీలు, ఎస్సీలు, మైనారిటీలు స్త్రీలుకు, బడుగు బలహీన వర్గాలకు ప్రాథమిక హక్కులు కలిగించి వారి జీవన విధానాన్ని కాపాడినదే రాజ్యాం గం అని తెలియ జేశారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో నందు పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసులు, భావి భారత పౌరులైన సిగి భాస్కర, కొండయ్య, ఆనంద్, చలపతి, రమేష్, మంజుల, పద్మావతి, అరుణమ్మ, జ్ఞానమ్మ మొదలగు వారు పాల్గొన్నారు. తనకల్లు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన వివిధ పార్టీల నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వర్ధంతి కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. జిల్లా టిడిపి బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సోంపాలెం నాగభూ షణం, కాంగ్రెస్ మండల కన్వీనర్ పారేసు, మైనార్టీ నాయకుడు మహబూబ్ బాషా, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిన్నప్ప, రైతు సంఘం నాయకులు రమణ, శివన్న, ఎమ్మార్పీఎస్ నాయకుడు శంకర, తెలుగు యువత నాయకులు ప్రసాద్, చంద్రప్ప, రమణప్ప, కొట్టు రవి, నరసింహులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే గ్రామ రెవెన్యూ సభలు ముఖ్య ఉద్దేశం..



నల్లమాడ, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు అధి కంగా ఉండడం తో రాష్ట్ర ప్రభుత్వం ఆ సమస్యల పరిష్కా రానికి ప్రతిష్టాత్మకంగా గ్రామాలలో సంద ర్శించి భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామ రెవెన్యూ సభలను నిర్వహిం చడం జరుగుతుందని భూ సమస్యల పరిష్కారమే ఈ గ్రామ సభలో ముఖ్య ఉద్దేశమని మండల స్పెషల్ ఆఫీసర్ కిష్టప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండలం లోని చారుపల్లి గ్రామ పంచాయతీలో తొలి రోజు నిర్వహించిన గ్రామ సభకు మండల నోడల్ ఆఫీసర్ కిష్టప్ప ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. తహ సీల్దార్ రంగ నాయకులు ఆయా శాఖల అధికారులు పాల్గొని ప్రజల వద్ద నుంచి వినతి పత్రాలు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధానంగా నూతనంగా పెళ్లి చేసుకున్న వారు కొత్త బియ్యం కార్డులు కోసం రస్తా సమస్యల పరిష్కరించాలని ఇంటి పట్టా మంజూరు అసైన్మెంట్ భూమి పట్ట మంజూరు చేయాలని వినతి పత్రాలు వచ్చి నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఫారెస్ట్ అధికారి నాగరాజు, వీఆర్వో జయప్రద, ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన సమావేశం విజయవంతం చేయండి.. ఎంఈఓ



నల్లమాడ, మేజర్ న్యూస్: ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహిస్తున్న పాఠశాలల్లో తల్లి దండ్రుల విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వ హించనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వేమనా రాయణ, సురేష్ బాబులు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తల్లి దండ్రులు పూర్వపు విద్యార్థులు, అధికా రులు, ప్రజా ప్రతిని ధులు సమావేశాలు నిర్వహించడంపాఠశాల అభివృద్ధికి తీసుకోవలసినకార్యక్రమాల గురించి సమావేశాల్లో వివరిం చినట్లు తెలిపారు. అందుకోసంమండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలల్లో తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## వైసిపి ఆధ్వర్యంలో ఘనంగా డాబిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత, భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఆ మహానుభావుడి విగ్రహానికి వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా దీపికమ్మ మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు. అనంతరం వైసీపీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్లు, పలువురు సర్పంచులు, ఎంపిటీసీలు, వైసీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదికే రెవెన్యూ సదస్సులు

### – ఆర్డీవో వివియస్ శర్మ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ప్రజలకు తమ గ్రామ పరిధిలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని. న్యా యమైన సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించి వారికి నిర్ణీత కాలంలో సంబంధిత అధికా రులు అర్జీ దారులను సంప్రదించి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు న్యాయమైన పరిష్కారం అందించ బడుతుందని ఆర్డీవో వివియస్ శర్మ అన్నా రు. శుక్రవారం మండ ల పరిధిలోని సచివా లయం- 1 యందు రెవిన్యూ సదస్సు కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రజలు నుండీ భూ సమస్య లు, నూతన పింఛన్లు, రేషన్ కార్డులు పలు సమస్యలు పై అర్జీలు స్వీకరించారు. ఆర్డీవో మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో రెవిన్యూ సదస్సులకు అధికారులు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలన్నారు. మండల ప్రత్యేక అదికారి సూర్యనా రాయణ మాట్లాడుతూ ప్రజా సమస్య వేదిక రెవిన్యూ సదస్సులు ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ రవి కుమార్ మాట్లాడుతూ గతంలో భూ సమస్య లపై ప్రజలు కార్యాలయాలు చుట్టూ తిరుగుతూ సరైన సమాచారం లేక ఇబ్బందులు పడేవా రని, ప్రస్తుత ప్రభుత్వం తమ గ్రామంలోనే సచివాలయం యందు భూ సంబంధిత అధికారులను ఒక వేదిక పైకి తెచ్చి ఉదయం 10 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజా సమస్య వేదికపై ప్రజలే స్వయంగా తమ సమస్యను విన్నవించుకునే అవకాశం కల్పిం చిందన్నారు. అటవీ, దేవాదాయ ప్రభుత్వ భూముల, ప్రజల సొంత భూముల న్యాయమైన సమ స్యల పరిష్కారానికి చక్కటి వేదికని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



ఎంపీడీవో రఘునాథ్ గుప్త మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జిల్లా అధికారుల సమన్వయంతో మండల స్థాయి అధికారులను సైతం ప్రజలకు చెరువలో ఉంచి సమస్య పరిష్కారానికి కృషి చేసే విధంగా తీసు కున్న నిర్ణయాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల సర్వే అధికా రిని చందన మాట్లా డుతూ ప్రజలకు భూ సంబంధిత విష యంలో ఎటువంటి సందేహాలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు వాటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నా రు. భూమి సమస్యలు1, నూతన రేషన్ కార్డుల ధరకాస్తులు 30.హౌసింగ్ కొరకు 15.పింఛన్లు కొరకు 21 అర్జీలు వచ్చా యని వాటి పరిష్కారం కొరకు ఉన్నత అధికారులు ఆదేశాలు వరకు కృషి చేస్తామన్నారు. సర్పంచ్ పంచర త్నమ్మ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, వీఆర్వోలు సాయి ప్రియాంక, నీలకం ఠారెడ్డి, ఇమ్రాన్, అటవీ శాఖ బీట్ ఆఫీసర్, దేవాదాయ శాఖ నుండి అరవింద్, సర్వేర్లు నాగేంద్ర, గ్రామ రెవెన్యూ సహాయకులు పతి, రవి,రమణ, గ్రామ రెవెన్యూ సదస్సులకు ఎటువంటి ఆటంకం కలగకుండా పోలీ సులు పహారా నిర్వహించారు.

# నేడు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశం

**పరిగి మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా చేపట్టిన కార్యక్రమమే పేరెంట్ టీచర్ మీటింగ్ అని పరిగి మండలం విద్యాశాఖ అధికారులు బి లక్ష్మి దేవి , శేషాచలం పేర్కొన్నారు. గురువారం కార్యాలయంలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఎంఈఓ లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల పై తల్లి తండ్రులకు నమ్మకం కలిగించేందుకు మెగా సమావేశన్ని నిర్వహిస్తు న్నాం అని తల్లితండ్రుల సహకారం భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని తల్లి తండ్రుల ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని ఈ నెల 7వ తేదీన నిర్వహిస్తు న్నట్టు పరిగి మండల వ్యాప్తంగా 59 పాఠశాలలో ఈ సమావేశం జరుగుతుంది అని తెలిపారు.ఈ సమావేశం లో ప్రజా ప్రతినిధులు విద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొంటారని విద్యార్థుల తల్లి తండ్రుల కి బోజన సదుపాయాన్ని ఏర్పాటు చేస్తారని తల్లి తండ్రుల కి ఆటల పోటీలను నిర్వహిస్తామన్నారు.

అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులను ఆహ్వానించి స్ఫూర్తి దయగాథలను విద్యార్థులకు వివరించేలా ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమములో పాఠశాల పరిస్థితులు విద్యార్థుల సామర్థ్యాలు .(యం డి యం) డొక్కా సీతమ్మ మధ్యహ్న బోజన పథకం పై తల్లి తండ్రుల సూచనలు సలహాలు తీసుకుంటామని .సాధారణ ప్రోగ్రెస్ కార్డుల స్థానం లో హెూలిస్టిక్ కార్డులను విద్యార్థులకు అందిస్తున్నామ ని యం ఈ ఓ లు ఈ సందర్భంగా తెలిపారు.పరిగి మండలనీ 126600 రూపాయలు కేటాయించారని అయ పాఠశాలల కి వాటికి పంపిణీ చేసినట్లు తెలియజేశారు.

## రైతులు సాగు చేసిన పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకోవాలి : ఏఓ అన్వేష్ కుమార్



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల వ్యాప్తంగా పప్పు శనగ సాగు చేసిన రైతులు ఎకరాకు 450 రూపాయలు ఫ్యూచర్ జనరల్ ఇండియన్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో ఇన్సూరెన్స్ చేసుకోగలరని మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్ తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోన్ తీసుకున్న రైతులు బ్యాంక్ లలో లోన్ లేని నాన్ లోన్ రైతులు సీఎస్ సీ ద్వారా అప్లై చేసుకోవాలని తెలియజేశారు. మొక్కజొన్న కి 525, వేరుశనగ కి 480 రూపాయల ప్రీమియం ఫ్యూచర్ జనరల్ ఇండియన్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ కి ఈ నెల 15వ తేదీ లోగా చెల్లించాలని తెలిపారు. ఎకరా వరిపంటకి 630 రూపాయలు డిసెంబర్ నెలాఖరు లోగా చేసుకోవాలని సూచించారు.పప్పు శనగ ఎకరాకు 30వేలు, వరి కి 42వేలు, జొన్న కి 21 వేలు, మొక్కజొన్న 35వేలు, వేరుశనగ కి 32వేల రూపాయలు భీమా కలదని తెలియజేశారు.పంట సాగు ధ్రువ పత్రాన్ని ఆర్ఎస్కే వ్యవసాయ సిబ్బంది ద్వారా పొందగలరని అన్నారు. పూర్తి వివరాలకు రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించాలని తెలియజేశారు.

## అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

మడకశిర మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా రేకులకుంట అనంతపురం ఆర్డిటి కార్యాలయంలో శ్రీ షిరిడి సాయి విభిన్న ప్రతిభవంతుల మండల సమైక్య ఆధ్వర్యంలో వివిధ గ్రామాల విభిన్న ప్రతిభావంతులు కలిసి ఘనంగా ర్యాలీ మనోహరం నిర్వహించారు. ఈ మానవహారంలో విభిన్న ప్రతిభావంతులు అన్ని రంగాలలో మిన్నుగా రాణిస్తున్నారు. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం వర్ధిల్లాలి విర్యాంగుల సంఘాలు వర్ధిల్లాలి అంటూ నినాదాలులో మానవహారం నిర్వహించటం జరిగింది. అనంతరం జరిగిన సభ నుద్దేశించి ముఖ్య అతిధులు రేకులకుంటహనుమంతరయప్ప ఆర్డిటి సంస్థ సెక్టార్ టీం అదర్ అనుసూయమ్మ సంస్థ కానీ ప్రభుత్వేతర కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలంటే గ్రామాలలో గల విభిన్న ప్రతిభా వంతుల సంఘాలు పనినీరు బాగుండాలి అంటూ జిల్లా సమాఖ్యలుగా ఏర్పడి ప్రభుత్వ కార్యక్రమాలు సాధించుకోవాలి. కలిసి మెలిసి ఐక్యమత్యంతో పని చేసుకోవాలని తెలపారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య ప్రెసిడెంట్ ఆనంద్ కుమార్ వైస్ ప్రెసిడింటి రంగనాథ్ జాయింట్ సెక్రటరీ విమర్శ, ట్రెజరర్ పుట్ట నరసమ్మ డ్రాపు ఆర్గనైజర్ ఆకటమ్మ పాల్గొన్నారు



# అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం..

## – నగర మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయమని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. నగర పాలక సంస్థ కార్యక్రమంలోని మేయర్ ఛాంబర్ లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి మేయర్ మహమ్మద్ వసీం సలీం డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయ భాస్కర్ రెడ్డి, కమిషనర్ నాగరాజు లతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ అంబేద్కర్ భారతదేశం గర్వించదగ్గ గొప్ప సంఘసంస్కర్త, విద్యావేత్త, ఆర్థికవేత్త అని కొనియాడారు. ఒక వ్యక్తి అన్ని రంగాల్లో అత్యున్నత స్థాయికి చేరుకోవడం మామూలు విషయం కాదని, అలాంటి అరుదైన ఘనత అంబేద్కర్‌కే మాత్రమే దక్కిందన్నారు. దేశ స్వాతంత్రం వచ్చాక 1950 నుంచి ఇప్పటివరకు ప్రపంచంలో భారత్ బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఘనతకెక్కిందని, అందుకు కారణం అంబేద్కర్



ఎంతో ముందుచూపుతో రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలే కారణమన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్, సైఫుల్లా బేగ్,శ్రీనివాసులు,అనిల్ కుమార్ రెడ్డి,అభూ సాలెహ, బాలాంజీ నేయులు, వైసీపీ నాయకులు కుళ్లాయి స్వామి, రామచంద్ర,కాకర్ల శీనా,పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఆదిత్య మెహతా ఫౌండేషన్ ద్వారా బాధితుడు గోపాల్‌కు కృత్రిమ కాలు ఏర్పాటు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపూర్ మున్సిపాలిటీ 21వ వార్డు మోతుకుపల్లిలో హిందూపురం పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ చంద్రమోహన్ యాదవ్ చొరవతో ప్రమాదంలో కాలు కోల్పోయిన మోత్కుపల్లికి చెందిన గోపాల్‌కు కృత్రిమ కాలు ఏర్పాటు చేశారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ నుంచి గంగాధర్ సహకారం అందించారని చంద్రమోహన్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారికి చంద్రమోహన్ యాదవ్, బాధితుడు గోపాల్, పలువురు కృతజ్ఞతలు తెలిపారు.



## జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్‌కు సన్మానం



హిందూపురం మేజర్ న్యూస్ : రూరల్ మండలం గొల్లపురం గ్రామంలో శుక్రవారం జరిగిన రెవిన్యూ సదస్సుకు హాజరైన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కు ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి గంగాధరప్ప పూల మాల వేసి శాలువా కప్పి సన్మానం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు రెవిన్యూ సదస్సు కు విచ్చేసిన జిల్లా కలెక్టర్ కు దళిత సమస్యల విన్నవించి ఘనంగా సన్మానం చేశారు.అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా దళితులు అన్ని రంగాల్లో ముందుకు రావాలని దళితుల సమస్యల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన టిడిపి నాయకులు



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలో ఉన్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలు మేరకు అంబేద్కర్ వర్ధంతి వేడుకలలో పాల్గొనడం పాటు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగిందన్నారు. సమాజంలో అసమానతలు ఉండకూడదు అన్న ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగం ను రచించారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేస్తామని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు తలుపుల గంగాధర్ ,కె ఎస్ బాహవుద్దీన్, ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కి యూత్ కాంగ్రెస్ ఘన నివాళి



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాజ్యాంగ సృష్టి కర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి జిల్లా అధ్యక్షులు వై.మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గోగుల మూర్తి, నాయకులు మాట్లాడుతూ.. ఈ దేశానికి అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఒక ఆయుధం అని, దాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ యాదవ్, కల్యాణదుర్గం ఈరన్న, జిల్లా జనరల్ సెక్రటరీ ఎస్.ఇమామ్ వలి, జిల్లా సెక్రటరీ హరి రాయల్, రామాంజినేయులు, కంబదూరు మండల ప్రెసిడెంట్ మధు, నాయకులు ప్రసాద్ రెడ్డి, శివారెడ్డి, షఫీ ఉల్లా, లోకనాథం, బాషా తదితరులు నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్న ఎమ్మెల్యే కందికుంట



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండలంలోని కమ్మగుట్టపల్లి పాఠశాల నందు నేడు జరిగే పాఠశాల కమిటీ సమావేశం కు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ను కోరినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్ తెలిపారు. సందర్భంగా కదిరి పట్టణంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ను కలిసి కోరినట్లు హెచ్‌ఎం తెలిపారు.. అలాగే ఎంఈఓ లు గోపాల్ నాయక్, సుబ్బారెడ్డిలు సైతం హాజరు కానున్నారు అని పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులు తల్లిదండ్రులు తప్పక హాజరుకావాలని హెచ్ ఎం కోరారు.

## స్థానికంగా సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలలోని భూ సమస్యలు, రస్తా వివాదాలు, సర్టిఫికెట్ల దిద్దుబాటు తోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు స్థానికంగా పరిష్కరించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందని క్లస్టర్ ఇంచార్జ మనోహర్ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డిటి కార్యాలయంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి, తమ సమస్యలను వినతి పత్రాలుగా అందజేశారు. అక్కడి కక్కడే సమస్యను పరిష్కరించే వాటిని అధికారులు పరిష్కరించి మిగిలిన వాటికి సమయం కోరారు. స్థానిక సమస్యలు పరిష్కారం కోసం ఏర్పాటుచేసిన ఈ సదస్సులలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అవసరాలు, ఇబ్బందులు సమ స్యలు అధికారుల దృష్టికి తేవాలని తద్వారా గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చేయూతనిచ్చినట్లు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు, బిజెపి మండల అధ్యక్షుడు సోమల ప్రకాష్, తాసిల్దార్ నారాయణ స్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా నెలకొన్న చుక్కల భూముల సమస్యలు పరిష్కరించాలంటూ సిపిఐ నాయకులు తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి గ్రామోత్సవం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : స్థానిక పంచ గిరీష అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య పూజలు అందుకుంటున్న అయ్యప్ప స్వామి విగ్రహానికి శుక్రవారం ప్రత్యేక వాహనంలో ఉంచి పెద్ద ఎత్తున అయ్యప్ప మాలధారులు తమ శరణు ఘోషతో అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం మకర జ్యోతి దర్శనానికి వెళ్లి అయ్యప్ప మాలధారులకు స్థానిక దేవాలయంలో ఉచిత భోజన వసతి కల్పించడం జరుగుతోంది. ప్రతి ఏటా లాగానే ఈ ఏడు అయ్యప్ప స్వామిని ప్రత్యేక వాహనంలో ప్రత్యేక వేదికపై ప్రత్యేకంగా అలంకరించి పురవీధులలో భక్తుల దర్శనార్థం ఊరేగింపు నిర్వహించారు. స్వామివారిని భక్తులందరూ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమా న్ని దేవాలయ కమిటీ నిర్వాహకులు చేపట్టారు.

## రావూడిలో రెవెన్యూ సదస్సు



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావుడి పంచాయతీలో శుక్రవారం జరిగిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 5 అర్జీలు వచ్చినట్లు తహసిల్దార్ సుబ్బారావు తెలిపారు. ఈ సదస్సులో పట్టాదారు మృతి చెందిన,అన్నదమ్ముల భాగ పరిష్కారాలు, వన్ బి రిజిస్టరు, అడంగల్ సమస్యలు సర్వే నంబర్ల తప్పులు, ఒకరి భూమి మరొకరి పేరిట 1బి చూపడము,సరిహద్దు రాళ్లు, తదితర సమస్యలు ఉన్నవారు తమ ఫోన్ నెంబర్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలతో పాటు తమ భూములకు చెందిన ఆధారములతో అర్జీలు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను ఆన్ లైన్లో నమోదు చేసి వాటి పరిష్కారానికి వెంటనే కృషి చేస్తామని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బసవరాజు, స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, తహసిల్దార్ సుబ్బారావు, రెవెన్యూ ఇన్స్ పెక్టర్ చంద్రశేఖర రావు,వీఆర్వో నరసింహమూర్తి,జడ్పిటిసి ఉమేష్,మాజీ ఎంపీపీ బసవరాజ్ తదితరులు పాల్గొన్నారు

## గౌసియా బేగంకు డాక్టరేట్ ప్రదానం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్ విభాగంలో సుదీర్ఘ పరిశోధనలో భాగంగా అనంతపురం జేఎన్టీయూ యూనివర్సిటీ గౌసియ బేగం కు డాక్టరేట్ ప్రధాన చేశారు. ప్రొఫెసర్ ఎ.పి. శివకుమార్ పర్యవేక్షణలో కంప్యూటర్ సైన్సు ఇంజనీరింగ్ విభాగంలో "డిటెక్టింగ్ ఇంట్రుషన్ టు ఎన్సూర్ సెక్యూరిటీ ఇన్ బిగ్ డేటా సిస్టమ్స్ అనే అంశంపై పరిశోధన చేసిన గౌసియ బేగం కి సదరు యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం చేసింది.

# పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్.. టీచర్స్ సమావేశాలు జరగాలి

- నిర్ణీత సమయానికి సమావేశాలు ప్రారంభం కావాలి
- జూమ్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పండుగ వాతావరణంలో మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలు జరగాలని, నిర్ణీత సమయానికి సమావేశాలు ప్రారంభం కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశాలకు ప్రజా ప్రతినిధులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. మంత్రివర్యులు ముఖ్యమైన పని నిమిత్తం బయట ఉన్నారని, వారి తరపున ఉరవకొండ నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ పాల్గొనడం జరుగుతుందన్నారు. అలాగే భోజనం మెనూ మార్పు జరిగిందని, దానిని నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు వాట్సాప్ లో , ఎడ్యుకేషన్ గ్రూపు లో పంపడం జరిగిందని, ఈ మారిన మెనూ మండల ప్రత్యేక అధికారులకు పంపాల్సిందిగా నియోజకవర్గ ప్రత్యేక అధికారులకు సూచించారు. మార్పిన మైను ప్రకారం భోజనం ఏర్పాటు చేయాలని, అదే భోజనాన్ని పిల్లలతో పాటు తల్లిదండ్రులు కూడా తినే విధంగా చూడాలని, దీనికి సంబంధించి ఖర్చులు అయినచో బిల్లులను సర్వ శిక్ష అభియాన్ నుండి పాఠశాలలకు చెల్లించడం జరుగుతుందని తెలియజేశారు. సమావేశాలు నిర్వహిస్తున్న పాఠశాలల్లో అంచనా వేయడానికి ఒకసారి సైబర్ నేరాలు, డ్రగ్స్ సంబంధించి అవగాహన కల్పించుటకు పోలీసు వారు వస్తారని, వారు వచ్చే సమయంలో పోలీసు వారు ఫ్రెండ్లీ ప్రెజెన్సీ కన్విన్సివ్ ప్రెజెన్సీ ఉండాలని, మాదకద్రవ్యాల సంబంధిత పోస్టర్లను సమావేశం జరిగే ప్రదేశంలో అతికించాలని, పిల్లలందరూ యూనిఫాంలో వచ్చే విధంగా చూడాలని, అలాగే పిల్లలు, ఉపాధ్యాయులు అందరూ హాజరు అయ్యే విధంగా చూడాలి అన్నారు. హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డ్ అందరికీ ఇవ్వడం జరిగిందని, దీనిని ప్రధానోపాధ్యాయులు, క్లాస్ టీచర్లు త్వరితగతిన పూరించే విధంగా చూడాలన్నారు. విద్యార్థులకు సమగ్ర ప్రగతిని మాపనం సమగ్ర ప్రగతి పత్రాలను తోపాటు హెల్త్ క్యాంపులను 37 పాఠశాలలను నిర్వహించడం జరిగిందని, దానికి సంబంధించి హెల్త్ కార్డులు కూడా పాఠశాలలకు జారీ చేయడం జరిగిందని, వీటిని కూడా అందజేయనున్నట్లు తెలిపారు. క్రీడలకు సంబంధించి రంగోలి, టగఫ్ వార్ పోటీలకు మొదట, రెండు, మూడు బహుమతులను అందజేయుటకు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. శనివారం జరగాల్సిన రెవెన్యూ సదస్సులను షెడ్యూల్ ప్రకారం ఇంకొక రోజుకు పెంచుకునే విధంగా మార్పు చేస్తున్నట్లు చెప్పారు. వివిధ కమిటీలకు సంబంధించి అధికారులు, సిబ్బంది అందరూ కూడా కలిసికట్టుగా పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా చూడాలన్నారు. సమావేశానికి వచ్చే తల్లితండ్రులు కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు చేయాలని, ఆ పాఠశాలల్లో చదివినటువంటి పాత విద్యార్థిని విద్యార్థులు వివిధ హోదాలలో, వివిధ పదవులలో, వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటివారిని, అలాగే పాఠశాలకు విరాళాలు ఇచ్చిన వారిని, కొత్తగా విరాళాలు ఇచ్చే వారిని గుర్తించి ఆహ్వానించే విధంగా నియోజకవర్గ మండల, ప్రత్యేక అధికారులు బాధ్యతగా చూడాలన్నారు. సమావేశాలు నిర్వహించు సమయంలో మంచినీరు, టి తదితర సదుపాయాలను ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. సమావేశాలు జరిగే పాఠశాలల యందు మున్సిపల్, పంచాయతీ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు పాఠశాల ఆవరణంలో శానిటేషన్ వర్క్ సమావేశ సమయము కంటే ముందుగా పూర్తిచేసే విధంగా చూడాలన్నారు. సమావేశ సమయంలో ఎటువంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సదుపాయాలను ఉండేలా విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం అంతరాయం లేకుండా ముందుగానే చూసుకోవాలని, ఎండలు ఎక్కువ ఉన్నందువలన షామియానా అవసరమైన చోట్ల ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ఆదేశానుసారం నిర్ణీత సమయానికి సమావేశాలు నిర్వహించే విధంగా ప్రధానోపాధ్యాయులు, క్లాస్ టీచర్లు చూడాలన్నారు. స్కూల్ లో నిర్వహించే సమావేశాలను ఫోటో, వీడియో చిత్రీకరించుటకు కేటాయించిన వారిని మాత్రమే తీసే విధంగా చూడాలన్నారు. కార్యక్రమం అయిన వెంటనే యాప్ ద్వారా అప్లోడ్ చేయుటకు పాఠశాలలో ఒకరిని కేటాయించే విధంగా చూడాలి అన్నారు. నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు ఒక పాఠశాల నందు పాల్గొని మిగతా నియోజకవర్గ మండల స్థాయిలలో జరిగే సమావేశాలను పర్యవేక్షించాలని, దీనికి సంబంధించి మండల స్థాయిలో, నియోజకవర్గ స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేసుకోవాలని, జిల్లా స్థాయిలో జెడి అగ్రికల్చర్, సిపిఓ, డిటిసి కంట్రోల్ రూమ్ నందు కేటాయించిన వివిధ సంబంధిత శాఖల అధికారులతో కలిసి 1740 పాఠశాలల డేటా అప్లోడింగ్ చేసే విధంగా చూడాలని అధికారులకు ఆదేశించారు. అలాగే 32 మండలాల కంట్రోల్ రూమ్స్ 8 నియోజకవర్గాల కంట్రోల్ రూమ్స్ రోల్ కాల్ తీసుకుని ఉండాలని కంట్రోల్ రూమ్ అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవోలు, జిల్లా విద్యా అధికారి, మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పంచాయతీ అధికారి, డిఎంఅండ్హెచ్ఓ, ఎస్సీ ఎస్టీడీసీఎల్, డిఐపిఆర్ఓ, డిటిసి, సిపిఓ, జెడి అగ్రికల్చర్, ఎడ్యుకేషనల్ సెక్టర్ ఆఫీసర్లు, బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్, పిఎంయు ఎడ్యుకేషన్ వాట్సాప్ గ్రూప్ సభ్యులందరూ తదితరులు పాల్గొన్నారు.

## జగన్మోహన్ రెడ్డి నీచరాజకీయాలు మానుకో!

- ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు.
- ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసిన కూటమి ప్రభుత్వాన్ని విడదీయలేరు.
- మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, విజయ్ సాయి రెడ్డిలపై ఘాటు వ్యాఖ్యలు చేసిన ఎమ్మెస్ రాజు.



మడకశిర, మేజర్ న్యూస్ : విజయ్ సాయి రెడ్డి మాట్లాడిన మాటలు కూటమి పార్టీలలో ఐక్యత దెబ్బతీసే విధంగా ఉన్నాయని స్థానిక శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వాన్ని విచ్చిన్నం చేసే దిశగా కేవలం రాజకీయ కుట్రతో దురుద్దేశంతో విజయ్ సాయి రెడ్డి మాట్లాడిన మాటలను ఎమ్మెస్ రాజు తీవ్రంగా ఖండించారు.సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను సుభిక్షంగా ఉంచుతూ, ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తూ, రాష్ట్రం అభివృద్ధి వైపు నడిపిస్తున్నారు. 20 ఏళ్ల యువకులు ఏ విధంగా ఆలోచిస్తారో అదే విధంగా రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి రోజు యువకుడిలా సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని ఎమ్మెస్ రాజు తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వ పార్టీ ప్రతిష్ట కోసం, ప్రభుత్వ పటిష్టత కోసం అహర్నిశలు కృషి చేసేటువంటి వ్యక్తి పవన్ కళ్యాణ్ అన్నారు.అసెంబ్లీ వేదిక అదేవిధంగా ప్రతి వేదికలోనూ చంద్రబాబు నాయుడు నాయకత్వం ఈ రాష్ట్రానికి ఇంకా పది సంవత్సరాలు ఉండాలని పవన్ కళ్యాణ్ అన్నారని గుర్తుచేశారు. జగన్మోహన్ రెడ్డి,విజయ్ సాయి రెడ్డి కూటమి ప్రభుత్వం పై ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా కూటమి పార్టీలను విడదీయలేరన్నారు.పటిష్టమైనటువంటి నాయకత్వం కలిగిన కూటమి ప్రభుత్వాన్ని ఎవరు చేయలేరన్నారు.జగన్మోహన్ రెడ్డి నీ కుటిల నీచ రాజకీయాలకు బలైపోయే విధంగా కూటమి పార్టీలు లేవన్నారు.
గత వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అవినీతిమయం చేసి రాష్ట్ర పరువును అప్రతిష్ట పాలు చేసి, రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారని గత వైసీపీ ప్రభుత్వం పై ఎమ్మెస్ రాజు ఘాటు వ్యాఖ్యలు చేశారు.ఇప్పటికైనా సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, విజయ్ సాయి రెడ్డి ని ఎమ్మెస్ రాజు హెచ్చరించారు.

## వ్యవస్థల్ని విధ్వంసం చేస్తూ చట్టాలను ఉల్లంఘించి పాలన సాగించారు

- అందుకే వైసీపీ నాయకులు జైలు బాట పట్టారు.. ఎమ్మెల్యే దగ్గుపాటి
- అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి
- కూటమి ప్రభుత్వం వచ్చాకే.. అంబేద్కర్ రాజ్యాంగం కనిపిస్తోందన్న ఎమ్మెల్యే



అనంతపురం మేజర్ న్యూస్ : వ్యవస్థల్ని విధ్వంసం చేస్తూ.. చట్టాలను, రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ వైసీపీ పాలన సాగిందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో పాటు అర్బన్ నియోజకవర్గ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎక్కడా అమలు కాలేదని.. జగన్ రాజ్యాంగం మాత్రమే నడిచిందన్నారు. హైకోర్టు ఉత్తర్వులను సైతం బేకాతరు చేస్తూ.. చట్టాలను రాజ్యాంగాన్ని ఉల్లంఘించి పాలన సాగించారన్నారు. అందుకే ఇప్పుడు వైసీపీ నాయకులంతా జైలు బాట పట్టారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థల్ని నిర్వీరం చేసి పాలన సాగించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే అసలైన అంబేద్కర్ రాజ్యాంగాన్ని ప్రజలు చూస్తున్నారని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుపరిపాలన సాగుతోందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు బుగ్గయ్య చౌదరి, తలారి ఆదినారాయణ, మాజీ మేయర్ స్వరూప, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ, మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహ, కడియాల కొండన్న, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, టిడిపి రాష్ట్ర నాయకుడు గంగారాం, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, క్లస్టర్ ఇంచార్జ్ వన్నూరప్ప, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కృష్ణకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, ఈడిగ నాగభూషణం, మున్వర్, సుంకన్న, చెరుకు తోట పవన్ కుమార్, డాక్టర్ లక్ష్మీప్రసాద్, మనోహర్, బెస్త పవన్, ఇస్మాయిల్, ఓంకార్ రెడ్డి, సిరిపాల రాంబాబు, కంటాదేవి, టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఏ.ఎస్.ఐలు, హెడ్ కానిస్టేబుళ్ల బదిలీలు

**కౌన్సెలింగ్ నిర్వహించి 30 మంది ఏఎస్సైలకు, 79 మంది హెడ్ కానిస్టేబుళ్లకు బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ పి.జగదీష్ పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు. శుక్రవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో 30 మంది ఏఎస్సైలకు, 79 మంది హెడ్ కానిస్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా... ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. గతంలో పని చేసిన పోలీసు స్టేషన్ల వివరాలు కల్గిని ప్రతిని కూడా అందజేశారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు సిబ్బందికి ఎస్పీ స్పష్టంగా వివరించారు. అనంతరం... సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. ఇందులో నిబంధనలు పక్కాగా అమలు చేశారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు. అదే నియోజకవర్గం కాకుండా ఇతర నియోజకవర్గాల్లోని పోలీసు స్టేషన్లకు అవకాశం కల్పించారు. ఇలా...30 మంది ఏఎస్సైలకు, 79 మంది హెడ్ కానిస్టేబుళ్లకు బదిలీ చేస్తూ అక్కడికక్కడే బదిలీ ఉత్తర్వు/ డి.ఒ ప్రతిని సిబ్బంది చేతికి అందజేయడం విశేషం. నేటివిటీ, సర్వీసు పర్టికులర్స్ నందు సందేహాలున్న వారికి అక్కడికక్కడే సంబంధిత డి.పి.ఒ సిబ్బంది చే నివృత్తి చేసి కౌన్సెలింగ్ జరిపారు. బదిలీల ప్రక్రియ యావత్తు పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి చెందారు. ఈ బదిలీల కౌన్సెలింగ్ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సూపరింటెం డెంట్లు మరియు సిబ్బంది, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాసుల నాయుడు, శివప్రసాద్, లక్ష్మినారాయణ, శివారెడ్డి, తదితరు లు పాల్గొన్నారు. ర్యాంకు ఏ.ఎస్ .ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లకు పారదర్శకంగా కౌన్సెలింగ్ నిర్వహించడంపై జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమి టీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ ఆధ్వర్యంలో సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప

### – వైభవంగా ఉత్సవ పూజలు ప్రారంభం
### – ఉత్సవ పూజలు ప్రారంభంలో అద్భుతం – 2 గరుడ పక్షులు ప్రత్యక్షం




**అనంతపురం, మేజర్ న్యూస్ :** చెరువు కట్టపై వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఈరోజు ఉత్సవ పూజలు జండా స్థాపనతో మొదలైంది, శబరిమల ప్రధాన పూజారి బ్రహ్మశ్రీ రాజీవ్ తంత్రి గారి శిష్య బృందంచే ప్రారంభించడమైనది. ప్రతి సంవత్సరం లాగానే జెండా స్థాపన సమయంలో ఆకాశంలో 2 గరుడ పక్షులు దర్శనం ఇవ్వడంతో భక్తులతో ఆలయ పరిసరాలు శరణు ఘోషతో మారుమోగినాయి. ఉత్సవ పూజలో భాగంగా రేపు స్వామి వారి గ్రామోత్సవం అనంతపురం పట్టణం లో పాతూర్,సప్తగిరి సర్కిల్,టవర్ క్లాక్,ఆర్ట్స్ కాలేజ్,శ్రీకంటం సర్కిల్ మీదుగా జరుగును, దీపం పట్టు బాలికలు ఒక ప్లేట్ తో సాయంత్రం 4 గంటలకు దేవాలయం వద్దకు రావలెను. ఆలయ కమిటీ చైర్మన్ మణికంఠ గౌతం,కమిటీ సభ్యులు, గురుశ్వాములు ఇతర భాక్తాధులు పాల్గొన్నారు.

## చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలి..

– సింగనమల మండలంలో పర్యటించిన డిపిఓ నాగరాజ నాయుడు




అనంతపురం మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు ఆకస్మిక తనిఖీలలో భాగంగా శుక్రవారం సింగనమల మండలం లో పర్యటించారు. సచివాలయాన్ని తనిఖీ చేసి ఉద్యోగులంతా తప్పనిసరిగా నిర్ణీత సమయంలో బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని, పనిమీద వెళ్లేముందు మూమెంట్ రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆదేశించారు. మిస్సింగ్ సిటిజన్ మ్యాపింగ్ కి సంబంధించి వీలైనంత త్వరగా వారిని హౌస్ టు హౌస్ జియో ట్యాగింగ్ చేయాలన్నారు. చెత్త నుండి సంపద తయారు కేంద్రాన్ని పరిశీలించి త్వరగా వినియోగం లోకి తీసుకురావాలని సూచించారు. అలాగే నాగులగుండం తండా గ్రామంలో పర్యటించిన డిపిఓ అక్కడ పారిశుధ్య పనులను పరిశీలించి, ప్రజలతో తాగునీరు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులంతా పరిశుభ్రతను పాటించడం ద్వారా అనేక రోగాలకు దూరంగా ఉండొచ్చని సూచించారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులకు చెప్పి ఇంటింటికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలని తెలిపారు. అనంతరం మధ్యాహ్న భోజన తయారీ గదిని పరిశీలించి పలు సూచనలు చేశారు.

## 9న ప్రభుత్వ ఐ.టి.ఐ లో పీఎం నేషనల్ అప్రెంటిస్ మేళా

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం లోని ప్రభుత్వ బాలుర ఐ.టి.ఐ లో ఈనెల 9 వ తేది ఉదయం 10 గం లకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ కంపెనీ ప్రతినిదులు పాల్గొని విద్యార్థులను అప్రెంటిషిప్ కొరకు ఎంపిక చేసుకుంటారు. ఐటిఐ ఉత్తీర్ణులై ఎన్ టి సి పొందిన ప్రతి విద్యార్థి హాజరై అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హాజరయ్యే అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు, రెండు సెట్లు నకలు సెట్లు తీసుకొని రావాలి. ఈ అప్రెంటిషిప్ మేళాను విజయవంతం చేయాలని ప్రభుత్వ బాలుర ప్రిన్సిపాల్ సి. రామ మూర్తి తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి



మడకశిర మేజర్ న్యూస్:భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించిన ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు,రామకృష్ణ, ఆదినారాయణ, రంగనాథ్, భూతన్న, శివన్న మాలింగప్ప,మరియు అధ్యక్షులు రంగనాథ్ ఉగ్ర నరసింహప్ప రామాంజనేయులు శ్రీరాములు . పాల్గొన్నారు

## మైదుగోళంలో రెవెన్యూ సదస్సు



లేపాక్షి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మైదుగోళం గ్రామపంచాయతీ ఆవరణంలో శుక్రవారం మండల ఆర్ఐ ఆధ్వర్యంలో గ్రామ సదస్సు నిర్వహించారు. అందులో భాగంగా వ్యవసాయ భూమిని సాగు చేసుకోవడానికి 1 దరఖాస్తు, ఇంటి పట్టాకు 1 దరఖాస్తు, పాసు పుస్తకముకు 1 దరఖాస్తు, వ్యక్తిగత పాసు పుస్తకములకు 5 దరఖాస్తులు మొత్తం మీద 8 దరఖాస్తుల అందినట్లు డిప్యూటీ తహసీల్దార్ కుమార్ స్వామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రమీల, రెవెన్యూ సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, వివిధ శాఖలు అధికారులు, స్థానిక గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 68 వ వర్ధంతి.

### – హాజరైన వైస్సార్సీపీ నాయకులు.



మడకశిర, మేజర్ న్యూస్ :భారతరత్న డా. బి.ఆర్.అంబేద్కర్ 68 వ వర్ధంతి వేడుకలు పట్టణంలో శుక్రవారం వైస్సార్సీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు.స్థానిక పట్టణం లోని అంబేద్కర్ సర్కిల్ వద్ద వైస్సార్సీపీ నియోజకవర్గం ఇంచార్జ్ ఈరక్కప్ప ఆధ్వర్యంలో తొలుతగా నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా ఈరలక్కప్ప మాట్లాడుతూ, సమ సమాజం లో అసమానతలు పోగొట్టి సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు అంబేద్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్,రాష్ట్ర ఒక్కలిగా సంఘ విభాగ అధ్యక్షులు రంగేగౌడ్, మండల జడ్పిటిసి మూర్తి సరోజమ్మ, గుడిబండ జడ్పిటిసి భూతరాజు,వైస్ ఎంపీపీ నరసింహమూర్తి,మండల కన్వీనర్ రామిరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ తనయుడు జయరాజ్, సర్పంచులు,అశ్వత్ అంజనమూర్తి, నరసింహమూర్తి,హనుమంతరాయప్ప ,శివగంగ, ఎంపిటిసిలు నరసింహమూర్తి,, రామలింగప్ప, రామచంద్ర, రాష్ట్ర బిసి సెల్ గోవిందపురం సతీష్ జే.సి.ఎస్ కన్వీనర్, అంజలి, చిరంజీవి, కౌన్సిలర్లు రామచంద్ర రెడ్డి, అన్సర్ ఖాన్,సోషల్ మీడియా కో–కన్వీనర్లు, మాజీ డీలర్లు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలో గల చత్రం గ్రామంలో శుక్రవారం రోజు నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు పాల్గొన్నారు అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజల వద్దకే వెళ్లి ప్రజా సమస్యలను పరిష్కరించడానికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని మరియు ప్రజల ఆస్తులకు ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని తెలిపారు ఈ రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రజలు అధికారులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ బీరేపల్లిలో రెవెన్యూ సదస్సు



పరిగి మేజర్ న్యూస్:భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ గ్రామ సభలు నిర్వహిస్తుం దని రైతులు వాటిని వినియోగించుకోవాలని తహసిల్దార్ హసీనా సుల్తానా అన్నారు. శుక్రవారం పరిగి మండలంలోని ఎస్ . బీరేపల్లి గ్రామపంచాయతీ ప్రాథమిక పాఠశాల వద్ద జరిగిన రెవిన్యూ గ్రామ సభలో తహసిల్దార్ హసీనా సుల్తానా మాట్లాడారు. భూసమస్యలు , సర్వేలో జరిగిన లోపాలు ఉన్నట్లయితే రైతులు దరఖాస్తులు చేసుకోవాలని వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ రెవెన్యూ గ్రామ సభలో రైతుల నుంచి 26దరఖాస్తులను స్వీకరించారు వివిధ సమస్యలపై మరికొన్ని దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ ఆఫీసర్ శివరాం ఆర్ ఐ సిద్దేశ్వర విఆర్ఓ సురేష్ గంగాధర వివిధ శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు

## తెదేపాలో చేరిన వైకాపా నాయకులు



రొళ్ళ మేజర్ న్యూస్:మండల పరిధిలోగల కాకి పంచాయతీ ఎల్ వడ్రహట్టి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు వైసీపీ పార్టీని వీడి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన మాజీ ఎంపీటీసీ రంగప్ప,పాండురంగప్ప మల్లప్ప, బూతురాజు రంగేగౌడ్ హనుమంతరాయప్ప తదితరులు.పాల్గొన్నారు

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**- తహసిల్దార్ సి షర్మిల**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** గ్రామాలలో భూ సమస్యల పరిస్కారం కోసం రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసిందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ సి షర్మిల పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రెవెన్యూ సదస్సులో భాగంగా మొదటి రోజు తగ్గుపర్తి గ్రామంలో తహసీల్దార్ సి షర్మిల అధ్యక్షత రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ ప్రసాద్, నాయకులు తగ్గుపర్తి రాధాకృష్ణ, వెంకట నాయుడు బెలుగుప్ప నాయకులు మల్లికార్జున, పెద్ద తిప్పయ్య హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా సీఎం చంద్రబాబు నాయుడు సందేశాన్ని తహసిల్దార్ చదివి వినిపించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శిస్తుందని, ఈ రెవెన్యూ సదస్సులో తమ భూములకు సంబంధించిన అభ్యంతరాలను భూ యజమానులు అధికారుల దృష్టికి తీసుకురావచ్చని, అధికారులు నిర్దేశించిన సమయంలో గా దరఖాస్తులు స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని, అన్ని పిటిషన్లు ఆర్టిజిఎస్ గ్రీవెన్స్ పోర్టల్ లోప్రత్యేకంగా తీర్చిదిద్దిన విండో నందు ఆన్లైన్ లో నమోదు చేస్తామని, భూ కొలతలు తేడాలు, సర్వే నంబర్లు తేడాలు, సర్వే నంబర్ లో మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, భూ విస్తీర్ణంలో తేడాలు, రీసర్వే



రికార్డులలో నమోదైన తప్పులు, అసైన్డ్, చుక్కల భూములు వంటి వాటిపై వినుతులు తీసుకొని పరిష్కారం చూపుతామని, రెవెన్యూ సదస్సులో గ్రామానికి సంబంధించిన భూ సమస్యల పరిష్కరించమని నాలుగు అర్జీలు వచ్చాయని వాటికి పరిష్కారం చూపుతామని తహసిల్దార్ తెలిపారు. అనంతరం అధికారులు, సిబ్బంది రెవెన్యూ సదస్సులకార్యక్రమం బ్యానర్ తో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ. రమా దేవి, వీఆర్వో ప్రదీప్, సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, నాయకులు స్టోర్ డీలర్లు రాజగోపాల్, అశోక్, మాజీ జెడ్పిటిసి పర్వతప్ప, మాజీ ఎంపీటీసీ ఎర్రిస్వామి, వెంకటరెడ్డి, ఎఫ్ ఏ వన్నూర్ స్వామి, వీఆర్ఏలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత అంబేద్కర్

**-ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాప్తం చేసిన మహానీయుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న బిఆర్ అంబేద్కర్ అని ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్, రాష్ట్ర నాయకులు జయప్రకాశ్ అన్నారు. శుక్రవారం మహానీయులు డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక ప్రతినిధులు రాజ్యాంగ నిర్మాత దివంగత డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మహానీయుని సేవలను కొనియాడారు. అంబేద్కర్ దేశానికి ఒక పెద్ద బహుమతి రూపంలో రాజ్యాంగాన్ని అందజేశారని, ఆయన స్ఫూర్తితో దేశ వ్యాప్తంగా అట్టడుగు వర్గాల వారికి విద్య, ఉద్యోగ, రాజకీయ ప్రాదాన్యతలో అవకాశం కల్పించినట్లు గుర్తు చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో డా వెంకటస్వామి చౌదరి, డా భరత్ చేతుల మీదుగా రోగులు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా ఎస్సీ ఎస్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర మధు ప్రసాద్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ రాష్ట్ర నాయకులు జయప్రకాష్, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ జిల్లా అధ్యక్షులు రాజశేఖర్, ఎస్‌బిఐ రిటైర్డ్ పి.నాగన్న, దేవరాజ్, లాయర్ సురేష్, ఎంవిఎంఎస్ మినుగు ధనంజయ, ఆర్ఎస్‌యు చిరంజీవి, దళిత సంఘాలు నాయకులు, విద్యార్థి సంఘాలు నాయకులు ముష్టూరు, ఓబులేష్, రామాంజనేయులు, కార్తీక్, వీరేంద్ర, యశ్వంత్ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.అఖిలభారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో : అఖిలభారత విద్యార్థి పరిషత్ ఉరవకొండ బాగ్ కన్వీనర్ నిఖిల్ తేజ్ నాయకులు నవీన్ కుమార్, నాని, యోగి, ప్రభు, చందు, ఎల్లప్పతో కలిసి డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మహానీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

# అవసరం ఉన్న ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయండి

**- ఉరవకొండ ఎంపిడిఓ రవిప్రసాద్**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గ్రామంలో అపరిశుభ్రత నియంత్రణ, దోమల నిర్మూలనతో పాటు భూగర్భజలాలను పెంపొందించేందుకు అవసరమున్న ప్రతి చోట ఉపాధి నిధిలతో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ఎంపిడిఓ రవిప్రసాద్ తెలిపారు. మండల పరిధిలోని కోనాపురం గ్రామంలో శుక్రవారం నిర్వహించిన రెవిన్యూ సదస్సుకు హాజరైన ఎంపిడిఓ రవిప్రసాద్ ఉరవకొండ తహశీల్దారుతో కలిసి గ్రామ సభ నిర్వహించి గ్రామంలో కలియతిరిగారు. గ్రామంలో అపరిశుభ్రంగా వృథా నీరు రోడ్ల వెంబడి రాకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్రకు సూచించారు. ఇంకుడు గుంతల ఏర్పాటుపై ఆరా తీయగా ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ సూర్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఓబయ్య గ్రామంలో 35ఇంకుడు గుంతలు మంజూరైనట్లు తెలిపారు. మరిన్ని ఏర్పాటు చేయాలని, సామూహిక ఇంకుడు గుంతల ఏర్పాటుపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. కాలనీల్లో పారిశుద్యం నిర్వహణకు అవసరం మేరకు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్రకు ఎంపిడిఓ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలను ఎంపిడిఓ రవిప్రసాద్, తహశీల్దారు ఎస్ మహబూబ్ బాషా సందర్శించి హెచ్ విజయలక్ష్మిని విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మెనులో భాగంగా తయారైన అన్నం, పప్పు, కోడిగుడ్డు నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఎఓ శంకర్, ఎండోమెంట్ ప్రత్యేకాధికారి కె విజయ్‌కుమార్, ఉపాధి సిబ్బంది సూర్యనారాయణ, ఓబయ్య, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు బి నరేశ్, సోంపల్లి రామాంజినేయులు, కృష్ణమూర్తి, కాంతప్ప, మీనుగా రామాంజినేయులు, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నెట్టికంటి సన్నిధిలో నూతన బిల్డింగ్ ఏర్పాటుకు రూ.50లక్షలు విరాళంతో భూమి పూజ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థాన తోట నందు సుమారు 50లక్షల రూపాయల వ్యయంతో నూతన పక్కా బిల్డింగ్ నిర్మించుటకు దాత తెలంగాణ రాష్ట్రం రంగారెడ్డి జిల్లా వట్టినాగులపల్లి గ్రామ వాస్తవ్యులు తోటంసింగ్ వారి కుటుంబ సభ్యులు పరమేశ్వర సింగ్, రేఖభాయ్ వారు శుక్రవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం శ్రీ స్వామివారి దర్శనానికి విచ్చేసిన దాతలకు ఆలయ సంప్రదాయం ప్రకారము స్వాగతించి శ్రీ స్వామివారి పూజల అనంతరం వేద ఆశీర్వాదం, శ్రీ స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు దాతలకు అంద చేయుట జరిగినది. ఈ భూమి పూజ కార్యక్రమము నందు ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ ట్రష్టి కె సుగుణమ్మ, సహాయ కార్యనిర్వహణధికారి ఓంకారం వెంకటేశ్వరుడు, ఆలయ పర్యవేక్షకులు పి. వెంకటేశ్వరుడు, వేద పండితులు అనంతపద్మనాభ శర్మ, సాయికుమార్ శర్మ, అర్చకులు కె. యస్. చక్రవర్తి, కె విజయవర్ధన్, రాఘవేంద్ర, హరిచరణ్, శ్రీ కాంత్, ఆలయ సిబ్బంది వేమన్న, నాగేశ్వర రెడ్డి, సీతారాముడు, రాఘవేంద్ర, ఏఈ భారతి, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన తెదేపా, వైసిపి నాయకులు



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పి నారాయణపురం మాజీ సర్పంచ్ సుబ్బర శ్రీధర్ కుమారుడు వివాహం బుక్కరాయసముద్రం దేవరకొండ కోదండ రామస్వామి ఆలయమునందు పెండ్లి కుమారుడు సుబ్బర రంగనాయకులు వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, ఈ కార్యక్రమంలో కూడేరు మండల ఎంపీపీ నారాయణరెడ్డి, జడ్పిటిసి భర్త అశ్విని హరీష్, తెలుగుదేశం పార్టీ, టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోలర్, నాగరాజు, వైసీపీ పార్టీ మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి, రైస్ మామ ఆనంద్ రెడ్డి, ఎంపీటీసీ శంకరయ్య, నాగిరెడ్డి, గోవింద్ రెడ్డి, శివారెడ్డి, హరి తదితరులు వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## సన్ రైజర్స్ పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కు ఘన నివాళి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని స్థానిక సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఘన నివాళి అర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ మారెన్న మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా.బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, దిక్సూచి అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థి దశ నుంచే దేశానికి ఉపయోగపడేలా మంచి మార్గంలో ముందుకు వెళ్లాలన్నారు.మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారు. దళితుల పట్ల నాడు ఉన్న వివక్షను రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిది. అంటరానితనం గురించి ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.చిన్ననాటి నుంచే తాను ఎదుర్కొన్న అంటరానితనాన్ని ఎవరూ ఎదుర్కోకూడదని అణగారిన వర్గాలకు అండగా నిలిచారన్నారు. అంటరానితనం, అస్పృశ్యత నిర్మూలనకు ఎనలేని కృషి చేశారని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ కార్మికుల సమస్యల

# పరిష్కారానికి చొరవ చూపండి

### - ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులకు సీఐటీయూ వినతి



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పురపాలక సంఘంలో కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వర్తిస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లికార్జున ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులకు విన్నవించారు. జీఓ నెంబర్ 36 ప్రకారం కనీస వేతనం రూ.21 వేలు ఇచ్చే విధంగా మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఇంజనీరింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని కోరారు. ఏళ్ల తరబడి పురపాలక సంఘాన్ని నమ్ముకుని చాలీచాలని వేతనాలతో ప్రజలకు సేవలందిస్తున్నారని తెలిపారు.ఎప్పటికైనా తమ ఉద్యోగాలు రెగ్యులర్ అవుతాయనే ఆశాభావంతో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు నిరాశే మిగులుతోందన్నారు.కేవలం రూ.15వేల చాలీ చాలని వేతనాలతో కుటుంబాలను పోషించుకోలేనటువంటి ఇంజనీరింగ్ కార్మికుల ఉద్యోగాలను క్రమబద్ధీకరించి, వారికి ప్రభుత్వం నుండి కనీస వేతనం రూ.21 వేలు ఇచ్చేలా తమవంతు సహకారం అందించాలని కోరారు. దీనికి ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సానుకూలంగా స్పందించినట్లు సీఐటీయూ మల్లికార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్క్స్ యూనియన్ అధ్యక్షులు తిప్పేరుద్ర, నాయకులు నరసింహులు , మైలారి గోపాల, ఇస్మాయిల్, శీనప్ప, కిరణ్, ఓబన్న మరియు పారిశుధ్య విభాగం నాయకులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆహార కల్తీ నిలువలపై

# అవగాహన అవసరం

### రాయదుర్గం సామాజిక కార్యకర్త బి ఎం నాదల్



**రాయదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఆహార కల్తి నివారణతోనే ఆరోగ్యం ప్రస్తుత ఆధునిక యుగంలో కల్తీ నివారించడంలో సామాజికంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుంది. ప్రజలకు వినియోగదారులకు చట్టాలపై అవగాహన పూర్తిస్థాయిలో లేకపోవడం వలన అనార్థాలకు గుర్తించలేక పోతున్నారని, కల్తీ పై ప్రజల్లో అవగాహన అవసరమని మేధావులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త బి ఎమ్ నాదల్ తెలిపారు. సురక్షితమైన ఆరోగ్యకరమైన ఆహారం కోసం కల్తీ నియంత్రణ అనేక అంశాలపై మధ్యలో విస్తృతమైన చర్చ జరగాలి. ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న అన్ని సమస్యల్లో కల్తీ ప్రమాదకరమైందన్నారు. ఆహార కల్తీ అనేది అనేక సమస్యలకు దారితీస్తుందని. పాల నుండి పప్పుదినుసులు, మాంసం, నీరు, నూనె మొదలైన ఆహార పదార్థాలన్నీ కల్తీ అవుతున్నాయని తెలిపారు. దీనిపై ప్రజల్లో పూర్తిస్థాయిలో అవగాహన అవసరమని, అలాగే వినియోగదారుల చట్టాలపై అవగాహన కలిగి ఉండడం వల్ల వాటి వల్లనే కలిగే నష్టాలను గుర్తించగలుగుతారని తెలిపారు. ఆహార పదార్థాలలోనూ పంటలకు వేసే మందులో కృత్రిమ రసాయనాలు, రంగులు వాడటం వలన క్యాన్సర్, జీర్ణకోశ వ్యాధులతో పాటు ప్రమాదకరమైన వ్యాధుల బారిన పడుతున్నారని వైద్య నిపుణులు తెలియజేస్తున్నారని, కావున ప్రజలందరం కల్తీ ఆహారాలు, పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. వినియోగదారులు తీసుకోవలసిన కొన్ని జాగ్రత్తలు అవసరమైన వస్తువులను కొనడం, కొనే వస్తువుల గురించి పూర్తి సమాచారం సేకరించాలన్నారు. మోసపూరితమైన ప్రకటన పట్ల ప్రమాదంగా ఉండాలి, వస్తువుల నాణ్యత పట్ల రాజీ వద్దు, కొనుగోలు సమయంలో సరైన రసీదు అడిగి తీసుకోవాలన్నారు. కొన్ని రకాల వస్తువుల విషయంలో గ్యారెంటీ, వారంటీ కార్డును షాపు యజమాని సంతకం, ముద్రతో సహా తీసుకోవాలని, నాసిరక వస్తువుల పట్ల మోసపూరిత వస్తువుల పట్ల వినియోగదారుల ఫోరంలను ఆశ్రయించడానికి వెనకాడవద్దని నాదల్ తెలియజేశారు.

## ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా

# రోడ్ల మరమ్మతులు చేపట్టండి

### - సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని పట్టణాలు అభివృద్ధి జరగాలంటే రవాణా చేయడానికి రోడ్లు బాగుండాలని, ప్రజల ప్రమాదాలు జరగకుండా, ప్రయాణాలు సుఖాంతంగా ఉండాలంటే గుంతలు లేని రోడ్లు ఉండాలన్నారు. కానీ పట్టణాలు, నగరాలు గుంతల మయంగా మారడం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో గుంతలను ప్యాచ్ వర్కులు పేరుతో రోడ్లను మరమ్మత్తు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంది. కానీ గుంతకల్ నియోజకవర్గం లో గుత్తి పట్టణములో, కర్నూల్ రోడ్డు, పత్తికొండ రోడ్డు, గుంతకల్ రోడ్డు, అదేవిధంగా గుంతకల్లు పట్టణంలో వార్డుల యందు గుంతలమయంగా మారిందని, వార్డుల వారీగా ప్యాచ్ వర్క్ లు జరుగుతుంది. దీన్ని సిపిఐ పార్టీ గా స్వాగతిస్తుంన్నాం ప్యాచ్ లను ఉన్నచోట మన, తన అని తేడా లేకుండా ప్యాచ్ వర్క్‌లు క్రమ పద్ధతిలో వర్కులు జరగాలి అని సిపిఐ నాయకులుగా కోరుతున్నామన్నారు. పట్టణంలో కొన్ని ప్రాంతాల్లో ప్యాచ్ వర్కులు చేయకుండా మరి ఒక చోట ప్యాచ్ వర్క్స్ జరుగుతున్నాయి. ఈ వ్యత్యాసం ఎందుకు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీటి పైన గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, మరియు మున్సిపల్ కమిషనర్ అటువంటి తేడాలు జరగకుండా అందరికీ సౌకర్యం ఉండేవిధంగా పట్టణాల్లో ఉండు ప్రతి ప్యాచింగ్ లు మిస్ కాకుండా వేయిస్తారని భావిస్తున్నామని సిపిఐ నాయకులు కోరారు.



## అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు డా బిఆర్ అంబేద్కర్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాద్యుడు వాసగిరి మణికంఠ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆ మహనీయుని స్మరించుకుంటూ పట్టణంలోని బెంచి కొట్టాల్ అంబేద్కర్ యువజన సేవా సమితి మరియు జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వాసగిరి మణికంఠ మాట్లాడుతూ తల్లి జన్మనిస్తే మనం ఇంత స్వేచ్ఛగా బతకడానికి కారణం అంబేద్కర్ లాంటి మహనీయుడని, భారతీయ సమాజాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన ప్రజాస్వామ్య వ్యవస్థలో అట్టడుగున ఉన్న వర్గాలను సైతం చట్టసభల వైపు నడిపించేలా ప్రతి ఒక్కరికి ఓటు అనే ఆయుధాన్ని ఇచ్చారు. వర్తమాన సమాజం మన రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలని, రాజ్యాంగ రచన కోసం ఆయన ఎంతగా శ్రమించారో తెలుసుకోవాలని, అణగారిన వర్గాల ఉన్నతి కోసం చర్చల్లో తన అభిప్రాయాన్ని ఎంత బలంగా వినిపించేవారు. అనంతరం బెంచి కొట్టాల్ అంబేద్కర్ యువజన సేవా సమితి వారు వాసగిరి మణికంఠకి అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ గుంతకల్ మండల, పట్టణ అధ్యక్షులు కురుబ పురుషోత్తం, బండి శేఖర్, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు పవర్ శేఖర్, గుంతకల్ చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్ అంబేద్కర్ యువజన సేవా సమితి నాయకులు ధనరాజ్, పామయ్య, రమేష్ రాజ్, ధను, మంజునాథ్, అమర్నాథ్, రామకృష్ణ, హర్ష జనసేన పార్టీ సీనియర్ నాయకులు గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి మైనార్టీ నాయకుడు దాదు, విజయ్ కుమార్, సీనా తదితరులు పాల్గొన్నారు.

# డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం!

### మొండిపోగుల ఓబులేశ్

### డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



**శింగనమల,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంనకు శుక్రవారం ఎంఆర్పీయస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నివాలర్పించడం జరిగింది.భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఎంఆర్పీయస్ జిల్లా కార్యదర్శి మొండిపోగుల ఓబులేష్ మరియు ఎంఆర్పీయస్ నాయకుల ఆధ్వర్యంలో శింగనమల అంబేద్కర్ సర్కిల్ నందు ఉన్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించామని తెలిపారు.ఈ సందర్భంగా ఓబులేష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో రాజ్యాంగ నిర్మాతగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తరతరాల కు గుర్తుండిపోయే సేవలను దేశానికి అందించారని, భావితరాలకు స్ఫూర్తి దాతగా నిలిచారని కొనియాడారు. భారతదేశంలో పుట్టిన ఒక గొప్ప మేధావిగా, మానవతా విలువలు మూర్తీభవించిన మహా మనిషిగా ప్రపంచం కొనియాడిన అంబేద్కర్ చూపిన మార్గంలోనే మనమందరం ముందుకు కొనసాగాలని కారణజన్ముడు,నిత్య చైతన్యమూర్తి బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలో, చేసిన బాసతో నిరంతరంగా ముందుకు సాగాలి అని పేర్కొన్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఈ సంకల్పం ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అదే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళు లు అని ఆయన తెలియజేసారు. ఈకార్యక్రమంలో ఎంఆర్పీయస్ మండల అధ్యక్షులు పవన్ కుమార్ ,విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు సురేష్ , ఎంఆర్పీయస్ నాయకులు నల్లప్ప, ఓబులేష్ ,డాక్టర్ రాము,కరెంట్ నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## బానిసలుగా బతకవద్దు ..

# పాలకులుగా బతకండి

### - జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, రాజు



**కూడేరు, మేజర్ న్యూస్ :** స్థానిక మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు లక్ష్మన్న, రాజు లు మాట్లాడుతూ బానిసలుగా బతకవద్దు పాలకులుగా బతకండి ఇది అంబేద్కర్ ఆశయం అని, అంబేద్కర్ అప్పట్లో దళిత బడుగు బలహీన వర్గాల కోసం వెనుకబడిన షెడ్యూల్ కులాల కోసం వారిని దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రచించడం జరిగింది అని తెలియజేశారు. అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకుసంక్షేమ న్యాయమైన సమాన వాటాలు భారత రాజ్యాంగం ద్వారానే వెనుకబడిన షెడ్యూల్ కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రిజర్వేషన్లను ప్రవేశపెట్టడానికి బిల్లును పార్లమెంటులో అలనాటి రాజ్యాంగ రిజర్వేషన్లు అంటే గిట్టని అగ్రవర్ణ రాజకీయ దుష్ట శక్తులు వ్యతిరేకించారని ఇప్పటికైనా ప్రభుత్వాలు అంబేద్కర్ రాసినటువంటి రాజ్యాంగం రిజర్వేషన్లు కేంద్ర ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని అమలు చేయాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంఆర్పిఎస్ నాయకులు లక్ష్మన్న, రాజు,పరమేశు, వెంకటేశులు, సత్యమయ్య, సంగప్ప, రమణ, రామాంజనేయులు, వెజ్ పేస్ నాయకులు తిప్పన్న, సంగప్ప, పెన్నోబులెస్,కిరణ్ఎం.ఆర్.పి.ఎస్నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యత వహించాలి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు తమ వంతు బాధ్యత వహించాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య విద్య బోధకులు ఎస్. ఎండి షఫీ తెలిపారు. మండలంలోని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆమిద్యాలలో వైద్యాధికారి డాక్టర్ పావని ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సిబ్బంది శుక్రవారం బాలవివాహాల నిర్మూలన, గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం (1994) పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ఎండి షఫీ మాట్లాడుతూ లింగ వివక్ష కారణంగా కొంతమంది ఆడపిల్లల పట్ల తక్కువగా చూస్తున్నారని, గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గర్భంలో ఉన్నది ఆడ శిశువు అని నిర్ధారించుకొని భృణ హత్యలకు పాల్పడుతున్నారని ఇది చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు జైలు శిక్ష తో పాటు జరిమానా పడుతుందని గుర్తు చేశారు. అదేవిధంగా కొంతమంది తమ పిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తున్నారని, దీనివల్ల పిల్లల చదువు పాడవుతుందని, శారీరకంగా మానసికంగా ఆడపిల్లలు అనారోగ్యం పాలవుతారని సూచించారు. జీవితంలో ఏది కావాలని కోరుకుంటారో అలాంటి లక్ష్యాన్ని చేరుకోలేక పోతారని తెలిపారు. చిన్న వయసులోనే గర్భాధారణ జరిగి ఆరోగ్యం క్షీణిస్తోందని చెప్పారు. బాల్యవివాహాలు చట్ట వ్యతిరేకమైన చర్య అని ఇలాంటి వివాహాలను ప్రోత్సహించినా, సహకరించినా అలాంటి వారికి శిక్ష పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ స్వర్ణలత, సి హెచ్ ఓ భవాని, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్, ఏఎన్ఎం చాముండేశ్వరి, అంగన్వాడి నిర్వాహకురాలు నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## అట్టడుగు వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

### తెదేపా జిల్లా ఎస్సీ అధికార ప్రతినిధి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగుల నింపిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టిడిపి జిల్లా ఎస్సీసెల్ అధికార ప్రతినిధి హనకనహాళ్ అంజిబాబు అన్నారు. అంజి బాబు ఆధ్వర్యంలో కోడి కాలువ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భారత రాజ్యాంగ నిర్మాత, అట్టడుగు వర్గాల భాగ్యవిధాత యావత్ జాతికి నిత్య స్ఫూర్తిప్రధాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని విగ్రహానికి పూలమాల వేసిఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజిబాబు మాట్లాడుతూ అంబేద్కర్ ఒక వర్గానికే కాకుండా యావత్ భారత జాతికి సంబంధించిన వ్యక్తని ఆయన చూపిన మార్గంలో దేశ వ్యవస్థ నడవడం చాలా సంతోషం అన్నారు. గడిచిన ఐదేళ్లలో అంబేద్కర్ ఆశయాలకు, రాజ్యాంగ విధానాలకు వైసీపీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని తిరిగి ఇప్పుడు ఏర్పడిన కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయిలో రాజ్యాంగాన్ని అనుసరిస్తూ అన్నివర్గాల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి దళిత నాయకులు దళిత కుల సంఘ నాయకులు తమ్మరాజు, ప్రసాద్,ప్రకాష్, ఆలూరు గంగాధర, ముక్కన్న, బెనికల్ రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## మా అమ్మ ఆచూకీ తెలపండి..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** రాయదుర్గం మండలం టి-వీరాపురం గ్రామానికి చెందిన కుండ అంజినమ్మ వయసు 50 సంవత్సరాలు మూడు రోజుల క్రితం ఇంటి నుంచి వెల్లిపోయింది. తమ అమ్మ ఆచూకీ తెలిపిన వారికి పది వేలు, పారితోషికం అందిస్తామని అంజనమ్మ కుమారులు మోహన్, గంగాధర్ కోరారు. అంజనమ్మకు గత కొంతకాలంగా ఆరోగ్యం సరిగా లేదని, మానసికంగా ఇబ్బంది పడుతున్న ట్లు వారు తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఇంటి నుంచి తమకు చెప్పకుండా వెళ్ళిపోయిందని తెలిపారు. పైన ఫోటోలో ఉన్న అంజనమ్మ కనిపిస్తే తమ అడ్రస్ కే. రామన్న, కే. అంజినమ్మ, టి- వీరాపురం గ్రామం, రాయ దుర్గం మండలం, అనంతపురం జిల్లా. చిరునామాకు తెలుపాలన్నారు. లేదా సెల్ నంబర్లు : 6300551339, 93464 31143, నంబర్లను సంప్రదించాలని కోరారు. అంజనమ్మ కనబడుటలేదని రాయదుర్గం పోలీసు స్టేషన్ లోను ఫిర్యాదు చేశామన్నారు. తమ అమ్మ ఆచూకీ తెలపాలని వారు కోరారు.

### భారతరత్న డా.బిఆర్ అంబేద్కర్

## ఆశయాలను ఆచరిస్తాం

### జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అట్టడుగు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ దివంగత బిఆర్ అంబేద్కర్ అని, ఆయన ఆశయ సాధన స్ఫూర్తిగా ముందుకు సాగుదాం అని జై భీమ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు, విశ్రాంత ఉపాధ్యాయులు తమన్న, అధ్యక్షులు లేపాక్షి తెలిపారు. శుక్రవారం పట్టణములోని జోగప్ప కట్ట వీధి మూడవ వార్డులో భారతరత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద మహనీయుని వర్ధంతి వేడుకలను జై భీమ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. సంఘం ప్రతినిధులు తమన్న, లేపాక్షి మాట్లాడుతూ యావత్ భారత దేశంలో అణగారిన వర్గాల నుండి ఉద్భవించిన ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని, తన కుటుంబాన్ని సైతం వదిలి ప్రజల కోసం నిరంతరం శ్రమించి ప్రపంచ మేధావిగా కీర్తిని పొందినట్లు కొనియాడారు.



స్వతంత్ర భారతావనికి భారత రాజ్యాంగాన్ని అందించి సర్వ మానవాళి అభివృద్ధికి దివంగత అంబేద్కర్ మార్గదర్శకుడైనట్లు కీర్తించారు. ఆ మహనీయుని స్ఫూర్తితో అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి దిశగా పయనిస్తున్నట్లు గుర్తు చేశారు. భారతరత్న అంబేద్కర్ మన నుండి 1956 డిసెంబర్ 6న స్వర్గస్తులైనారని, ఆయన ఆత్మకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్లు చెప్పారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని జై భీమ్ యువజన సంఘం ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువజన సంఘం వైస్ ప్రెసిడెంట్ సోమశేఖర్, కార్యదర్శి రాజేష్, ట్రెజరర్ గంగోల రాజు, సంఘం సభ్యులు మోహన్, మల్లికార్జున, అజిత్ కృష్ణ స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.



## డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** మున్సిపల్ ఆఫీస్ వద్దగల డా బిఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ 68వ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ వై. భీమలింగ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రపంచ మేధావి, డా బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. భారత రాజంగాన్ని రూపొందించిన సూర్యుడు, దళిత గిరిజనుల తలరాతలు మార్చిన దేవుడు అంబేద్కర్, భరతదేశ సామాజిక వ్యవస్థను మార్చడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు అంబేద్కర్ అని, అలాంటి మహనీయులు కన్న కలలును నిజం చేసినప్పుడే, ఆయనకు నిజమైన నివాళలు అర్పించిన వాళ్ళం అవుతామని మాట్లాడం జరిగింది. అనంతరం ప్రభుత్వం ఆసుపత్రిలో పెషేంట్స్ కు డాక్టర్ జయవర్ధన్ రెడ్డి చేతులు మీదుగా బ్రెడ్స్ పంపిన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్రా కో కొన్వీనర్ వై. భీమలింగ, నియోజకవర్గం ఇంచార్జ్ వై. ఎర్రిస్వామి, పట్టణ అధ్యక్షులు బి. సంపత్,రమేష్ కిరణ్, రాజేష్,యేసు, అశోక్, వెంకటేష్, దుర్గ, మస్తాన్, మల్లికార్జున, లాలెప్ప పాల్గొన్నారు.



## నేమకల్లుకు బస్సు సదుపాయం కల్పించిన సీఎంకు ధన్యవాదాలు తెలిపిన జనసేన కన్వీనర్ శివరాజ్

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** బొమ్మనహాళ్ మండలం నుండి ప్రసిద్ధిగాంచిన నేమకల్ ఆంజనేయస్వామి దేవాలయం గల నేమకల్లుకు బస్సు సదుపాయాన్ని లేనందున విద్యార్థులు మరియు భక్తులు ప్రజలు ఆ దేవాలయానికి పోవాలంటే తీవ్ర ఇబ్బందులు పడేవారు ఈ ఇబ్బందుల్ని గమనించిన బొమ్మనహాళ్ జనసేన సభ్యులు ఆనందు, నాన్న మూర్తి, దాదా, రాము, శివరాం కలిసి గత వారంలో బొమ్మనహాళ్ మండలానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అధికారులు కళ్యాణ్ దుర్గం బళ్ళారి కనేకల్ మీదుగా నేమమకల్లు గ్రామానికి బస్సును శుక్రవారం నుంచి ప్రారంభించారు. రాయదుర్గం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కి, జనసేన ఇన్చార్జ్ మంజునాథ్ గౌడ, కరే గౌడకు, రాయదుర్గం బస్సు డిపో మేనేజర్ శ్రీనివాస్ లకు ఈ విషయాన్ని పై వరకు తీసుకువెళ్లి నేమకల్లుకు బస్సు రావడానికి కృషి చేసిన గొల్ల ఆనంద్ మరియు నెమకల్లు జన సైనికులకు నేమ కల్లు యూత్ కు గ్రామ ప్రజల తరఫున బొమ్మనహాల్ జనసైనికులు మండల కన్వీనర్ శివరాజ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

### గ్రామీణ తపాలా జీవిత బీమా

## సద్వినియోగం చేసుకోండి...



**గుడిబండ మేజర్ న్యూస్:** గుడిబండ మండల కేంద్రం నందు తపాలా కార్యాలయంలో గ్రామీణ తపాలా జీవిత బీమా మేళా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మడకశిర సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ జిలాన్ భాషమాట్లాడుతూ..గ్రామీణ తపాలా జీవిత బీమా సద్వినియోగం చేసుకోండి అంటూ గ్రామీణ పట్టణ ప్రాంత ప్రజలకు ఈ పాలసి పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ పాలసీల తక్కువ ప్రీమియం ఎక్కువ బోనస్ వస్తుంది మరియు ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి గ్రామీణ తపాలా జీవిత బీమా ఎంతో ముఖ్యమని తెలిపారు అన్ని రంగాల కార్మికులు టైలరింగ్ వడ్రంగి రైతులు కూలీలు అనేక వృత్తుల ప్రజలు ఈ గ్రామీణ తపాల జీవిత భీమాను తీసుకొని మీ కుటుంబ జీవిత భద్రత్వాన్ని పెంచుకోవాలని తెలియజేశారు. మరియు18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వరకు ఉన్నయువతీ యువకులు పాలసీ తీసుకొవచ్చని తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్పీఎం తిమ్మరాజు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో తొలి రోజే 25 అర్జీలు : తహశీల్దార్ మోహన్‌కుమార్



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భూసమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సుల్లో భాగంగా శుక్రవారం అనంతపురము రూరల్ మండలం కటిగానికాల్వ గ్రామంలో తహశీల్దార్ మోహన్‌కుమర్ ఆధ్వర్యంలో రెవిన్యూ సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పిటిసి చంద్రకుమర్‌లు హాజరై రెవిన్యూ అధికారులతో కలసి భూ సమస్యలపై గ్రామ రైతులు, ప్రజల నుండి ఆర్జీలు స్వీకరించారు. భూ సమస్యలపై మొత్తం 25 ఆర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ మోహన్ కుమర్ తెలియజేశారు. ఇందులో భూ కబ్జాపై 1, సర్వే, భూ సరిహద్దు సమస్యలపై 6, ఆన్‌లైన్, 1బి నమోదు కోసం 1, రస్తా వివాదంపై 5, కొందరు రైతుల పట్టా భూములు ఇనామ్ భూములు కింద పడ్డాయని 13 ఆర్జీలు, మొత్తం 25 ఆర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ తెలిపారు. రైతులు ఇచ్చిన ఆర్జీలను సమగ్రంగా విచారణ చేసి రికార్డులను పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి భూ సమస్యలను పరిష్కరిస్తామని తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ బండి రఘునాథ్, ఈవోపీఆర్డీ బండి రఘునాథ్, ఆర్ఐ సందీప్, స్థానిక విఆర్వో, స్థానిక టిడిపి నాయకులు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల భూకబ్జాలపై ధైర్యంగా ఫిర్యాదు చేయండి

### వారిపై చర్యలు తీసుకునే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుంది

**రెవెన్యూ సదస్సుల సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి వ్యాఖ్యలు**

**వంకల మీద ఆక్రమణలు తొలగించాలన్న ఎమ్మెల్యే దగ్గుపాటి**

**అంగన్వాడీలు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలు చేపట్టాలని జేసీ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే**



**అనంతపురం మేజర్ న్యూస్** : అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో వైసీపీ నాయకుల భూకబ్జాలకు బలైన బాధితులు ఎవరైనా సరే.. ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చుని.. వారిపై తగిన చర్యలు తీసుకుంటామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం రూరల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, తహసిల్దార్ తో పాటు ఇతర రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించారు. ఎక్కువగా భూ అక్రమణాలకు సంబంధించిన ఫిర్యాదులు రావడంతో ఎమ్మెల్యే దగ్గుపాటి తీవ్రంగా స్పందించారు. ఐదేళ్ల వైసిపి హయంలో అర్బన్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున భూకబ్జాలు జరిగాయని, అమాయకులను బెదిరించి భూములు కబ్జాలు చేశారని ఆరోపించారు. గతంలో వారు బయటకు చెప్పాలంటే భయపడే పరిస్థితి ఉండేదని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒక్కొక్కరు బయటికి వచ్చి అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో భూకబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా సీరియస్ గా ఉన్నారని.. ఎంతటి వారైనా సరే వారిని జైలుకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు వివరించారు. అందుకే ప్రజలంతా ధైర్యంగా ఫిర్యాదులు చేయవచ్చున్నారు. మరోవైపు అర్బన్ నియోజకవర్గంలోని కొన్ని సమస్యల గురించి జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో సర్వేయర్ల కొరత ఉందని... ఒక రెగ్యులర్ సర్వేయర్ నియమించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే డిప్యూటీ తహసిల్దార్ కూడా లేక రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. అలాగే అర్బన్ నియోజకవర్గ పరిధిలో అంగన్వాడీ భవనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని.. వీటి నిర్మాణాలకు స్థలం కేటాయించాలన్నారు. కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు కూడా స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు ఇటీవల వంకల మీద ఆక్రమణల కారణంగా భారీ వర్షాలకు నాలుగైదు కాలనీలు నీట మునిగాయన్నారు. ఆ సమయంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులంతా రాత్రింబవళ్లు శ్రమించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. అలాగే వరదల్లో చిక్కుకున్న వారి కోసం సహాయ కేంద్రాలు కూడా ఏర్పాటు చేశారని వివరించారు. మరోసారి ఇలాంటి పరిస్థితికి రాకుండా వంకల మీద ఆక్రమణలు తొలగించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓలు కేశవ నాయుడు, డిపిఎం ఆనంద్, అనంతపురం అర్బన్ తాసిల్దార్ హరిబాబు, ఎంపీడీవో దివాకర్, సర్పంచ్ ఉదయభాస్కర్, ఎంపీటీసీ ఆశాజ్యోతి, కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహ, పరమేశ్వర్, కడియాల కొండన్న, పిఎల్ఎన్మూర్తి, ఆయా శాఖల అధికారులు, ప్రజాపతినిధులు, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నేడే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

**బడి పిల్లలు తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరు కావాలి**

**మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, సాయికృష్ణ**



**కూడేరు, మేజర్ న్యూస్** : కూడేరు మండల వ్యాప్తంగా నేడు జరిగే మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ పండగ వాతావరణంలో జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి అయినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడి పిల్లలు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని తెలిపారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం, నాణ్యతతో కూడిన చదువుల కోసం ఈ సమావేశాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఒక షెడ్యూలు ప్రకారం వివిధ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు మొబైల్ ద్వారా ఆహ్వానించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు హాజరవుతారని తెలిపారు.

## మా గుడిసెల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

**-బేడ బుడగ సంఘాల కులస్తులు**



**అనంతపురము రూరల్మేజర్ న్యూస్** : అనంతపురం రూరల్ మండలం సోమల దొడ్డి గ్రామం సమీపాన జాతీయ రహదారి చెరువు ప్రక్కన ప్రభుత్వ స్థలంలో వందమంది గుడిసెలు వేసుకొని జీవిస్తున్నామని.. ప్రజా ప్రతినిధులు స్పందించి మా కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని. ఇంటి స్థల పట్టాలు మంజూరు చేయాలని అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లా బేడ బుడగ జంగాల రాష్ట్ర కమిటీ సభ్యులు తాడికొండ నాగరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిరిశాల వన్నూర్, జిల్లా అధ్యక్షులు సిరి శాల భాస్కర్, అధ్యక్షులు రుద్రాక్షల వెంకటేశులు, సభ్యులు సిరిగిరి కుల్లాయప్ప, ఎస్ శంకర్, సిరిగిరి అంజి మోతి వీరప్ప ఎడపల్లి నాగభూషణంలు ప్రజాప్రతినిధులు, అధికారులను కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని బేడ బుడగ జంగాల కాలనీలో మహిళలు నాయకులు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీఎస్ అనంతపురం సత్యసాయి ఉమ్మడి జిల్లాల డాక్టర్ సామ్రాట్ మధు, ఏఐకేఎం జిల్లా సహాయ కార్యదర్శి కిష్ట ఎస్సీ ఎస్టీ మైనార్టీ బీసీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు నరేష్ కొడవండ్ల ఆహ్వానం మేరకు పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళు లర్పించి మద్దతు తెలిపారు.



## భారత రాజ్యాంగమే
# భారతీయ జీవన విధానం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్:** అనంతపురం పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో కామర్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాలులో భారత రాజ్యాంగ దినోత్సవం,అంబేద్కర్ వర్ధంతిని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి.ఎం. రవిశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం రవిశంకర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగమే భారతీయ జీవన విధానమని, భారత రాజ్యాంగం ని రక్షిస్తే, భారత రాజ్యాంగం మనల్ని రక్షిస్తుంది అని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ భాను శ్రీ అతిథిగా హాజరయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులు సోమశేఖర్, ఆర్ట్స్ కాలేజ్ లెక్చరర్లు బాలాజీ నాయక్ , సుగప్ప, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన మరియు వకృత్వపు పోటీల లో విజేతలైన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు.

## గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విద్యార్థికి ఆర్థిక సాయం అందించిన అయ్యప్పలు



**కనేకల్లు, మేజర్ న్యూస్** : గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కనేకల్ మండల కేంద్రం రామ్ నగర్ కు చెందిన బోయ చంద్రకళ ఆరోగ్య ఖర్చులకోసం అయ్యప్ప స్వామి మాల వేసిన స్వాములు 5వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం ఆ కుటుంబానికి అందించారు.

## నేడు గొలపల్లిలో జరగాల్సిన రెవిన్యూ సదస్సు వాయిదా

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : భూ సమస్యల పరిష్కారం కోసం నేడు గొలపల్లి గ్రామంలో నిర్వహించాల్సిన రెవిన్యూ సదస్సును 8వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తహశీల్దార్ మోహన్ కుమర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ విషయాన్ని గొలపల్లి గ్రామ ప్రజలు, మండల అధికారులు గమనించాలని తహశీల్దార్ తెలిపారు.



## అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుంటాం : బీసీఆర్ దాస్

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా నగరంలోని జెడ్పి కార్యాలయం వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్, సీనియర్ దళిత నాయకులు బీసీఆర్ దాస్తో పాటు ఇతర దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా"బి.ఆర్ అంబేద్కర్ చదువుకున్న డిగ్రీ లను అమెరికా లోని న్యూయార్క్ లో ఉన్న ఐక్యరాజ్య సమితి వారు ఆయన జన్మదిన జయంతి సందర్భంగా " ప్రపంచ విజ్ఞాన దివాస్ (దినంగా)" తీర్మానం చేసి ప్రపంచ భారత దేశంతో పాటు ప్రపంచ దేశాలు కూడా దీనిని అనుసరించాలని దిక్సూచి పంపారని కొనియాడారు.

## ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్** : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68 వ వర్ధంతిని నగరంలోని పాతూరులోని ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ జీవితాంతము దళితుల విద్య, ఉద్యోగ, ఆర్థిక, సంక్షేమ, రాజకీయ రంగాలలో హక్కులు, రిజర్వేషన్ల కోసం నిరంతరము పోరాటము చేశారని కొనియాడారు. భారత రాజ్యాంగంలో దళితులును కూడా అందరితో సమానంగా అవకాశం కల్పించాలని హక్కులు సాధించారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సి.తిరుపాలు, జిల్లా అధ్యక్షులు ఎం అజయ్ బాబు, సలహాదారులు సి వెంకటేశులు,జిల్లాకార్యదర్శి ఎస్ వెంకటేశులు,గోవిందు, లింగమయ్య, ఉపాధ్యక్షులు : కె ఆర్ సురేష్ బాబు,సహాయ కార్యదర్శి పి జోసెఫ్ కోశాధికారి ఎం ఓబులేసు,ఎం రాఘవ ,రాయుడు, రామంజి పాల్గొన్నారు.





## అంబేద్కర్ విగ్రహానికి ఎస్సీ,ఎస్టీ సంఘాల జెఏసీ నాయకులు నివాళి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** డా.బిఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా ఎస్సీ,ఎస్టీ ప్రజా సంఘాల జెఏసీ చైర్మన్ డి.రవిరాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం గార్లదిన్నె మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ చంద్ర శేఖర్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు గార్లదిన్నె కదిరెప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జమ్మదిన్నె నాగరాజు, ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప,కనంపల్లి అదెప్ప, జమ్మలదిన్నె ఆంజనేయులు ,జమ్మలదిన్నె రామాంజినేయులు,పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## చిన్నస్థాయి ఉద్యోగులపై రాజకీయ ఒత్తిడి తగదు

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :**శింగనమల మండలం నాయన పల్లి క్రాస్ వద్ద రెండు రోజుల కిందట ఇసుక అక్రమ రవాణాను హెూంగార్డ్ అడ్డుకోవడంతో రాజకీయ నాయకుడు అసభ్య పాదజాలంతో దూషిస్తూ అతన్ని భయభ్రాంతులకు గురి చేయడం తగదని, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు నేరమెట్ల ఎల్లన్న పేర్కొన్నారు. శుక్రవారం యల్లన్న హెూంగార్డు కి ఫోను ద్వారా సంప్రదించి అతనికి భరోసా ఇచ్చారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా చూడాలని ఉన్నతాధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ పోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు ,ఆకులేడు ఓబులేసు ,పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం త్రీటౌన్, రాప్తాడు, ఇటుకలపల్లి పి.ఎస్ ల పరిధుల్లో డ్రోన్లు ఎగురవేత

### ఓపెన్ డ్రింకింగ్ లను గుర్తించి 11 కేసుల నమోదు

### జిల్లా ఎస్పీ సంకల్పంతో సత్ఫలితాలిస్తున్న డ్రోన్ల నిఘా ప్రక్రియ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం త్రీటౌన్, రాప్తాడు, ఇటుకలపల్లి పి.ఎస్ ల పరిధుల్లో ఆయా పోలీసులు డ్రోన్లు ఎగురవేశారు. ఈరోజు మూడు పోలీసు స్టేషన్ల పరిధుల్లో ఓపెన్ డ్రింకింగ్ లను గుర్తించి 11 కేసుల కూడా నమోదు చేశారు. ఇందులో భాగంగా... రాప్తాడు పోలీసులు రాప్తాడు శివారు ప్రాంతలలో డ్రోన్లు ఎగురవేసి 09 ఓపెన్ డ్రింకింగ్ లను... ఇటుకలపల్లి పోలీసులు ఎస్కేయు, ఇటుకలపల్లి, ఆకు తోటపల్లి శివారు ప్రాంతాలలో డ్రోన్లతో నిఘా పెట్టి 02 ఓపెన్ డ్రింకింగ్ కేసులు నమోదు చేశారు. అంతేకాకుండా...అనంతపురం త్రీటౌన్ పోలీసులు గుత్తి రోడ్డు, రాజీవ్ కాలనీ, మహదేవనగర్, గన్నేనాయక్ కాలనీ, నేషనల్ పార్కు శివారు ప్రాంతాలలో డ్రోన్లు ఆపరేట్ చేశారు.

## అంబేద్కర్‌కు ఘన నివాళి

**అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ :** ఎన్నో అవమానాలు ఎదుర్కొని, ఎందరికో స్ఫూర్తిగా నిలిచి, భారత రాజ్యాంగ నిర్మాతగా దేశ ఔనత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతరత్న డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నగరంలోని జెడ్పిడ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అక్కులప్ప. సంపత్ ,కుమార్ ,కమ్మదూరు మల్లేష్, కిరణ్ ,విజయ్, కుమార్ ,నాగేంద్ర తెలిపారు.





## ఆర్ఈఎఫ్,ఎస్సీ,ఎస్టీ ఫోరం ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత 68వ వర్ధంతిని సందర్భంగా శుక్రవారం నగరంలోని జెడ్పి కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి అర్ ఈ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ హెచ్ రామచంద్ర ,ఎస్సీ ఎస్టీ పోరం రాష్ట్ర అధ్యక్షులు నేరిమెట్ల ఎల్లన్న ,అర్ ఈ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి నాగభూషణ ,రాష్ట్ర స్టీరింగ్ కమిటీ వైస్ చైర్మన్ వలగొండ రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగ రామాంజినేయులు ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించాలని రిజర్వేషన్ వర్గాల హక్కుల కోసం అంబేద్కర్ భావజాలంతో అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని తెలిపారు.